# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శనివారం 08 మార్చి2025

DIGITAL EDITION


# తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటించింది. ఈ విషయాన్ని రవాణా %బ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.డీఏ ప్రకటనతో ఆర్టీసీపై ప్రతినెలా రూ.3.6 కోట్ల భారం పడుతోందన్న ఆయన.. అయినప్పటికీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం ఆలోచిస్తోందని తెలిపారు.ఇక.. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. దాదాపు రూ. 5,000 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు తెలియజేశారాయన. ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరిగిన వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి అభినందించారు.

# సీఎం రేవంత్.. ఇదేం పాలన?

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్.. ఇదేం పాలనఅంటూ ఫైర్ అయ్యారు బండి సంజయ్. తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం.పట్టణాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి అందించిన సేవలు మరువలేనివి. దురదదృష్టమేమిటంటే%ో% ఆనాటి నుండి నేటి వరకు వేతనాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.పైగా మున్సిపల్ డ్రైవర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లకు చెల్లిస్తున్న వేతనాలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం. భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. ప్రతి ఏటా పెరిగే నిత్యావసర ధరలు, ఇతర ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల జీత భత్యాలను పెంచడం పరిపాటి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు పెంచకపోగా ఉన్న వేతనాల్లో భారీగా కోత విధించడం ఎంత వరకు సమంజసం? అంటూ నిలదీశారు. ఇప్పటి వరకు శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నెల వేతనం రూ.22 వేలు చెల్లిస్తుండగా, ఆ వేతనాన్ని రూ.16,600లకు తగ్గించడం దుర్మార్గం. అట్లాగే డ్రైవర్లకు సైతం ఇదే విధంగా కోత విధించడం ఎంత వరకు న్యాయం? అని ఫైర్ అయ్యారు



# మహిళపోలీసుతే ప్రధానికి భద్రత

ప్రజా గొంతుక డెస్క్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్నారు.కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ ఈవెంట్‌లో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోడీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహారా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.



# స్టాలిన్‌పై అమిత్ షా విసుర్లు

ప్రజా గొంతుక డెస్క్ ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో బోధించాలంటూ కౌంటర్ ఇంజినీరింగ్, వైద్య విద్యను తమిళ భాషలో బోధించాలని తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కోరారు.హిందీ భాషను వ్యతిరేకిస్తూ స్టాలిన్ చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటర్‌గా అమిత్ షా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం స్థానిక భాషల్లో పరీక్షలు రాసే వీలు కల్పించిందని, ఇప్పుడు సీఐఎస్ఎఫ్ పరీక్షను తమిళంలోను రాయవచ్చు అని మంత్రి పేర్కొన్నారు. తమిళనాడులోని రాణిపేట్‌లో జరిగిన 56వ సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే ఈవెంట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు.తమిళ విద్యార్థుల లబ్ధి కోసం ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో బోధించాలని సీఎం స్టాలిన్‌ను కోరుతున్నట్లు అమిత్ షా తెలిపారు. భారతీయ సంస్కృతిని బలోపేతం చేయడంలో తమిళనాడు కీలక పాత్ర పోషించిందన్నారు. పరిపాలనా సంస్కరణలైనా, ఆధ్మాత్మిక చింతనైనా, విద్య అయినా.. దేశ సమగ్రత, ఐక్యత అయినా తమిళనాడు పాత్రను విస్మరించలేమన్నారు.



# రెస్ట్ తీసుకుంటారా?..



ప్రజా గొంతుక డెస్క్ ఆరోగ్యం ని పణంగా పెట్టి పని చేస్తానంటే.. సస్పెండ్ చేస్తా అని మంత్రి నిమ్మల రామానాయుడును ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ సరదాగా అన్నారు. రెస్ట్ తీసుకుంటారా?..సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని నిమ్మలను అడిగారు. అన్నా.. కొంచెం రెస్టు తీసుకోండి అంటూ నిమ్మలకు లోకేశ్ సూచించారు. మంత్రి నిమ్మల అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. కాన్యులా (సెలైన్ బాటిల్)తోనే ఆయన సభకు వచ్చారు. ఈరోజు ఉదయం అసెంబ్లీ లాబీలో మినిష్టర్ లోకేశ్‌కి మంత్రి నిమ్మల ఎదురుపడగా.. ఆరోగ్యంపై అరా తీశారు. నిన్నటితో పోలిస్తే.. ఈరోజు ఆరోగ్యం బాగానే ఉందని మంత్రి నిమ్మల చెప్పారు.


# ఏపీలో కొత్త జిల్లాలు...



ప్రజా గొంతుక డెస్క్ కొత్త జిల్లాలు మరిన్ని ఏర్పాటు అవుతాయా అన్నది చర్చగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటుతోంది. టీడీపీ 2022లో వైసీపీ ప్రభుత్వం కొత్తగా 13 జిల్లాలను ఏర్పాటు చేసిన తీరు పట్ల అప్పట్లో తీవ్ర విమర్శలు చేసింది.అవన్నీ ఒక పద్ధతి ప్రకారం జరగలేదని కూడా హాట్ కామెంట్స్ చేసింది.దాని వల్ల తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా పాలన మరింత ఇబ్బందికరంగా మారిందని కూడా టీడీపీ సహా నాటి విపక్షాలు ధ్వజమెత్తాయి. దాంతో పాటు చాలా చోట్ల తమకు కొత్త జిల్లాలు కావాలని డిమాండ్లు వచ్చాయి. అలాగే జిల్లా కేంద్రాలను మార్చాలని కూడా కోరుతూ వచ్చారు.దీంతో తాము అధికారంలోకి వస్తే ఈ అన్యాయాలను సరిచేస్తామని టీడీపీ చెప్పింది. ఇపుడు తీరా అధికారంలోకి వచ్చి ఏడాదికి దగ్గర పడుతున్న వేళ కొత్త జిల్లాల గురించి టీడీపీ కూటమి ఆలోచనలు ఏమిటి అన్నది అంతా చర్చిస్తున్నారు. అయితే కొత్త జిల్లాల విషయంలో ఎలాంటి ఆలోచనలు లేవని కొత్త జిల్లాలు అన్నవి ఉండవని శాసనమండలిలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కీలక ప్రకటన చేశారు.

# పోడెం వీరన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

## సీఎం, ఏఐసీసీ ఇంచార్జికి విజ్ఞప్తి చేసిన పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిశాల రామనాథన్ గారు.



ప్రజా గొంతుకు ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక 07.03.2025.పొడె మీదున్న కాంగ్రెస్ పార్టీకి ప్రాణప్రతిష్ట చేసిన ప్రజానేత పోడెం వీరన్న అని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకులు వీరన్న అని కొనియాడారు. పార్టీమారితే పదవులు ఇస్తామని , ఆర్థికంగా లబ్ది చేకూరుస్తానని కొందరు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రలోభ పెట్టిన , తనపై రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చిన, నమ్ముకున్న పార్టీనే తల్లిలా భావించి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్ధంగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న నిరాడంభరజీవి అని కొనియాడారు. ఎమ్మెల్యే కోటాలో పోడెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి, రాష్ట్ర మంత్రిగా పదవి ఇవ్వాలని కోరారు. జీవితమే పార్టీ, పార్టీనే జీవితంగా జీవిస్తున్న వీరన్నకు తెలంగాణ ప్రభుత్వం లో సమూచిత స్థాన కల్పించి గౌరవించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ లకు విజ్ఞప్తి చేసారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 7: మెదక్ జిల్లా. శివంపేట మండలం,లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల భూమయ్య కుమారుడు మాల ప్రభాకర్ ఉంటున్నటువంటి ఇల్లు గ్యాస్ పేలడంతో ఇల్లు మొత్తం కాలిపోయి ద్వంసం అవడం జరిగింది.విషయం తెలుసుకున్న తన సొంత డబ్బులతో సహాయాన్ని బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ వారికి 50 కిలోల సన్న బియ్యం మరియు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు,ఇప్పివ్వడం జరిగింది.అలాగే నీకు కొత్త ఇంటి నిర్మాణం ప్రారంభించిన తర్వాత నీకు ఇటిక మరియు సిమెంటు పూర్తి సహాయం అందజేస్తానని మాట ఇవ్వడం జరిగింది అలాగే ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాతోని సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొంతి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ దొంతి లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నపురం నరసింహులు,బండారి కిష్టయ్య,బండారి ముత్తయ్య,బండారి ఎల్లయ్య ,బండారి శ్రీనివాస్, సంద్ర లక్ష్మయ్య,గుర్రాల గణేష్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు గారు గుల్లయ్య గారి కిష్టయ్య,బండారి సాయి కిరణ్, డాక్టర్ సుదర్శన్, మద్దూరి సత్తయ్య, కానుకుంట నర్సింలు, పిల్లి సత్తయ్య,పిల్లి మధు, గాండ్ల బబ్బురి ప్రవీణ్. గుల్లయ్య గారి మధు,బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు మరియు బిజిఆర్ యువసేన సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 7

రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు నిర్వహించనున్నారు. ఉదయం 8 గం. నుంచి మధ్యాహ్నం 12:30 గం. వరకు తరగతులు జరగనున్నాయి. 10వ తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం తరగతులు నిర్వహించనున్నారు.

# వేరుశెనగ మరియు కందులు కొనుగోలు కేంద్రాన్ని

## ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.





ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 7, కొండమల్లేపల్లి.కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వేరుశెనగ మరియు కందులులి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఈ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను పంట రుణమాఫీ కోసం ఖర్చు చేసి సంపూర్ణంగా రుణమాఫీ చేశామని అన్నారు.ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నీ కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి పంటలను అమ్మి సరైన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.ఈ అవకాశాన్ని రైతులు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.రైతు భరోసా పథకం కింద రైతులకుఇవ్వాల్సిన 6000 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతుల అకౌంట్లో జమ చేస్తున్నాం అని వెల్లడించారు. వేరుశనగ పంట మరియు కందులకు గిట్టుబాటు ధరతో పాటు కొనుగోలు లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,ఎక్కడ కూడా జాప్యం చేయకుండా కొనుగోలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మేకల శ్రీనివాస్ ,గోవింద్ యాదవ్, బిక్కు నాయక్,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ లాలు నాయక్,నారాయణ,మార్కెట్ సెక్రెటరీ కిరణ్ కుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం అంటే ప్రభుత్వానికి అంత నిర్లక్ష్యమా..

## మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్.



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుకమీషన్లు వచ్చే పనులకు శంకుస్థాపనలు చేస్తారు కానీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడానికి సమయం దొరకట్లేదా.15 నెలలుగా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ప్రారంభంకు నోచుకోని మధిర వంద పడకల ఆసుపత్రి.అక్కడ 50 పడకల ఆసుపత్రి తీసుకొచ్చాం. ఇక్కడ 50 పడకల హాస్పిటల్ తీసుకొచ్చాం.అని చెప్పుకొనుడు కంటే.గత ప్రభుత్వ హయాంలో పూర్తయిన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తే ప్రజలు హర్షిస్తారు.మధిర 100 పడకల ఆసుపత్రి పరిశీలనలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మధిర 100 పడకల ఆసుపత్రి 15 నెలలుగా ప్రారంభానికి నోచు కోకపోవడం దురదృష్టకరమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల ఇంతటి నిర్లక్ష్యం వహించడం సరికాదని 15 నెలలుగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆసుపత్రిని స్వయానా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర లో ప్రారంభిచక పోవడం మధిర ప్రజల దురదృష్టమని బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ప్రభుత్వాసుపత్రులకు పెద్దపీట వేసి ప్రభుత్వాసుపత్రులు అంటే నమ్మకం భరోసా కల్పించారు అలాంటి నమ్మకాన్ని భరోసాని కనీసం కొనసాగించలేని దుస్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కెసిఆర్ కట్టించిన ఆసుపత్రులను నియమించిన వైద్య సిబ్బందిని ఉపయోగించుకొని ప్రజలకు వైద్య సేవలు ఇకనైనా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి ఉద్యమకారులు గడ్డం భద్రయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణరెడ్డి మాజీ కౌన్సిలర్ అప్పారావు బి ఆర్ ఎస్ నాయకులు ఆళ్ల నాగబాబు ఉమరెడ్డి వంగవీడు మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ మోరబోయిన ప్రసాద్ నాగేశ్వరావు బి ఆర్ ఎస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# యమపురికి దారి ఈ మధిర మున్సిపాలిటీలోని పలుప్రాంతాలలో గుంతల రోడ్లు..






ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మున్సిపాలిటీ పరిధిలోని భారీ గుంతలు కనిపిస్తున్న నిర్లక్ష్యంగా అధికారులు.ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి.. ప్రమాద నియంతంలో భాగంగా గుంతలు పూడ్చే అందుకు చర్యలు మాత్రం శూన్యం..గుంతల వలన మధిరలో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడి క్షతగాత్రులు అవుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారుల, ప్రజల డిమాండ్..మధిర మున్సిపాలిటీ లోని అనేకమైన ప్రాంతాల్లో రోడ్లన్నీ వారి గుంతలతో యమపురికి దారిలా మారాయి. ఈ గుంతల వల్ల అనేక ప్రమాదాలు ప్రతిరోజు జరుగుతూనే ఉన్నాయి. అభివృద్ధి లో భాగంగా భారీ వాహనాలు ఆయ మార్గాల ద్వారా ప్రయాణించడంతో గుంతలు మరింత భారీగా ఏర్పడ్డాయి. ముఖ్యంగా వైయస్సార్ చౌరస్తా వద్ద కాలువ పై ఏర్పాటు చేసిన రాళ్లన్నీ కృంగిపోయి ప్రమాదకరంగా మారడంతో అక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు కూడా కింద పడిపోయి మరింత ప్రమాదకరంగా మారింది. అదేవిధంగా అంబేద్కర్ సెంటర్, రైల్వే స్టేషన్ కి వెళ్లే ఆర్ఓబి ప్రక్కన భారీ వాహనాలు ప్రయాణించడంతో గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. ఈ విషయాన్ని అధికారులు చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారే తప్ప గుంతలకు మరమ్మత్తులు నిర్వహించిన పాపను పోలేదని వాహనదారులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యమపురి మార్గాన్ని తలపించే ఈ రోడ్లను అధికారులు పరిశీలించి మధిర మున్సిపాలిటీలో పలు ప్రాంతాల్లో గుంతలను పూర్తి మరమ్మత్తులు నిర్వహించాలని మధిర ప్రజలు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.



# నల్లగొండ లో కిడ్నాప్ అయిన బాలుడి కథ సుఖాంతం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా: మార్చి:07 ఈ నెల 4 వ,తేదీన నల్లగొండ ప్రభుత్వ హాస్పుటల్ లో కిడ్నాపై గురైన మూడేళ్ల బాలుడిని పోలీసులు నకిరేకల్లో గుర్తించారు.సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కిడ్నాప్ కు పాల్పడిన నిందితుడు సీతారాములు అనే వ్యక్తి అరెస్ట్ చేసి, బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించడంతో కిడ్నాప్ కథ సుఖాంతమైంది.

# డీజే సౌండ్స్ వినబడితే జైలుకు ఎస్ఐ కే.వీరశేఖర్




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకిర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:07నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం:ఇంటర్,టెన్త్ ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ మరియు ఇతర వేడుకల్లో డీజే సౌండ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు,వృద్ధులకు,చిన్న పిల్లలకు,సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగిస్తే డీజే ఆపరేటర్లపై, యజమానులపై,వేడుకల కోసం మాట్లాడుకునే వారిపై కూడా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని,కేసులు నమోదు చేయడంతో పాటు సీజ్ చేసి జైలుకి పంపిస్తామని నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) ఎస్ఐ కె.వీరశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.



# ఎన్ సి ఎం ఫౌండేషన్ చేయూత

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:07నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ మూడో వార్డుకు చెందిన లింగాల బలరాం హమాలి అనే వ్యక్తికి కాలు నరం పట్టకపోయి నడవలేని పరిస్థితుల్లో అతనికి ఆపరేషన్ జరిగినదని తెలుసుకొని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించిన ఎన్ సీఎం ఫౌండేషన్ ఫౌండర్ నల్లగొండ ఆంజనేయులు వారితోపాటు హమాలి మేస్త్రి ఎంసీఎం ఫౌండేషన్ సభ్యులైన యాదయ్య, బండి హరిబాబు, గుండ్ల సాయి, కోట్ల మధు, పుట్టపాక కళ్యాణ్, వెంకట్, యాదయ్య, ఏసు హమాలీ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని
## కాపాడి 108 కి సమాచారం అందించిన పోతినేని

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు అదే సమయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఎర్రిపాలెం వెళ్తున్నారు. రోడ్డుపై తీవ్రంగా గాయపడి ప్రమాదకర పరిస్థితులో ఉండటంతో పోతినేని సుదర్శన్ రావు తన కారుని వెంటనే ఆపి 108 కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి 108 వచ్చేవరకు ఉండి 108 లో ఆ వ్యక్తిని ఎక్కించి ప్రాణాలను కాపాడిన సంఘటన మండల పరిధిలోని రావినూతల జానకిపురం గ్రామాల మధ్యలో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం వైరా బీసీ కాలనీకి చెందిన కాశీమల్ల చార్లెస్ ఇటుక బట్టి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వైరా నుంచి తన మోటార్ సైకిల్ మీద కోదాడలో ఇటికబట్టి వద్దకు వెళుతున్నాడు. అయితే మండల పరిధిలోని జానకిపురం - రావినూతల మధ్య ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ కి బ్రేకులు పడకపోవడంతో తనకు తానే రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి సభ్యులు బండి రమేష్ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఖమ్మం నుంచి ఎర్రుపాలెం వెళ్తున్నారు. రోడ్డుపై తీవ్ర గాయాలతో పడి ఉన్న చార్లెస్ ను చూసి వెంటనే 108 కు సమాచారం అందించారు. 108 వచ్చేవరకు సంఘటన స్థలంలోనే వారు ఉండి అవసరమైన చర్యలను చేపట్టారు. 108 రాగానే స్వయంగా అతనిని పోతినేని సుదర్శన్ రావు, బండి రమేష్, మడిపల్లి గోపాల్ రావు 108 లో ఎక్కించి ప్రాణాల నుంచి కాపాడారు.108 లో చార్లెస్ ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు పాలై ప్రమాదకర స్థితిలో ఉన్న చార్లెస్ ని సకాలంలో స్పందించి 108 కి సమాచారం అందించడం వల్లనే ప్రాణాల నుంచి బయటపడినట్లు 108 సిబ్బంది తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన నవీన్ గుప్త.




శివంపేట ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 7:మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామ యువకుడు పెద్దపులి మహేష్ తల్లిదండ్రులకు ఆక్సిడెంట్ కావడంతో వారిని పరామర్శించి వారికి తనవంతుగా హాస్పటల్ ఖర్చులకు 15000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా , అదేవిధంగా లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల ప్రభాకర్ ఉంటున్నటువంటి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో సిలిండర్ పేలడం తో ఇల్లు మొత్తం కాలిపోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న శివంపేట మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకుల కోసం 5000 వేల రూపాయలు మరియు గ్యాస్ సిలిండర్ ఇవ్వడమే కాకుండా లింగోజిగూడ గ్రామంలో మొదటగా వారికి డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,మండల నాయకులు వారాల గణేష్ ,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ ,గ్రామ సీనియర్ నాయకులు బేస్త కిష్టయ్య , బొమ్మిడాల ప్రభు, గులయ్యగారి కిష్టయ్య , బెస్తా భద్రయ్య , సంద్ర లక్ష్మయ్య, గుర్రాల బాలేష్ , బండారి శ్రీనివాస్ , బండారి ముత్యాలు , షేక్ అలీ , రాజు , అంజి , సద్దాం , శీను ,బాసంపల్లి నరసింహులు గారు, పెద్దపులి సతీష్ , గొల్ల స్వామి , దినేష్ రెడ్డి ,తలారి హనుమంతు , పిల్లి సుధాకర్ , గులేగారి రవి , పిల్లి నరేష్ , అందే నర్సింలు , ముస్కురి కన్నయ్య , అరుణ్ , చింత శ్రీకాంత్, భవీన్ రెడ్డి, పిల్లి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ రవీంద్ర భారతి
# హై స్కూల్ లో సెల్ఫ్ గవర్నమెంట్ డే


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: మిర్యాలగూడ: మార్చి:07 నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రవీంద్ర భారతి హై స్కూల్ లో సెల్ఫ్ గవర్నమెంట్ డేఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా చక్కగా తమ యొక్క పాత్రలు నిర్వహించారు అదేవిధంగా కొంతమంది విద్యార్థులు పి ఈ టి గాను కొంతమంది విద్యార్థులు గన్మెన్ గా చక్కగా వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కందుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కగా తమ యొక్క పాత్రలను నిర్వర్తించాలని కొనియాడారు ఎంఈఓ గా బాణాల సంజన ఎమ్మెల్యేగా కార్తీక్ జిపిడిఓ గా సంతోష్ డీఈవోగా ముని కలెక్టర్గా పవన్ కళ్యాణ్ మరియు ఎడ్యుకేషన్ మినిస్టర్ గా ప్రవళిక చీఫ్ మినిస్టర్ గా శంకర్ చాలా చక్కగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కందుల రమాదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఎంజీఎం ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ( ప్రజా గొంతుక న్యూస్ ) , 07 మార్చి 2025. చెన్నారావుపేట మండలం, కోనాపురం శివారులో కూలీలతో వెళ్తున్న ట్రక్కు ప్రమాదవశాత్తు బోల్తా పడిన సంఘటనలో కూలీ మృతి చెందగా , గాయపడిన బాధితులను వరంగల్ లోని ఎం జి ఎం ఆసుపత్రికి తరలించిన విషయాన్నీ తెలుసుకున్న చెన్నారావుపేట మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ప్రతి ఒక్కరినీ కలిసి పరామర్శించారు...ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఘటనలో మృతి చెందిన భూక్య సుఖ్య కుటుంబానికి శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారు , కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదే విదంగా వరంగల్ ఎంజీఎం హాస్పటల్ లో తీవ్ర గాయలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగిందని అన్నారు..ఈ పరామర్శలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అందే వెంకటేశ్వర్లు ,సురేష్ ,శ్రీను తదితరులు ఉన్నారు..

# వివాహాది శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 07 మార్చి 2025.ఠి1) చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామ పార్టీ నాయకులు అజ్మీర బుల్లు- తారి గార్ల కుమారుడు రాజు - సరస్వతి గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.ఠి2) చెన్నారావుపేట మండలం ఖల్ నాయక్ తండ గ్రామ నాయకులు బానోతు నరసింహ నాయక్-కౌసల్య గార్ల కుమారుడు నగేష్ నాయక్ - అనూష వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచులు, గ్రామపార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి07ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 26 వేల కనీస వేతన అమలు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో వేస్తామన్న వేతనాలు రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిడమనూరు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో అవి సకాలంలో రాక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తామన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పిఎఫ్,ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో కార్మికులను వేధింపులను గురి చేస్తున్నారని వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, నాయకులు శేఖర్, గ్రామపంచాయతీ కార్మికులు శ్రీను ,ఉదయ్, విజయ్, క్రాంతి, రాములు, వెంకటమ్మ, సైదమ్మ, మైసయ్య, సైదమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తో కలిసి శుక్రవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

దాచేపల్లి రాము(పోస్టల్ ఏజెంట్) మణి మానవుడు అయాన్స్ విరాట్ పుట్టినరోజు సందర్భంగా మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సౌత్ ఆఫ్రికాలో పుట్టినరోజులు వేడుకలు జరుపుకుంటూ ఇండియాలో వారి తాత ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను సేవాసదనంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారికి ఉన్న సేవ గుణం మరువలేని పలువురు ఆనందమయం చేశారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా అనాధాశ్రమాలలో పేదలకు అన్నదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లబోతు ప్రసాదరావు, ముప్ప రామకృష్ణ, జంగా నరసింహారెడ్డి, దాచేపల్లి ముత్యాలు,చెడే రామకోటేశ్వరరావు చల్లా సత్యనారాయణ సామినేని రామనాథం లింగంపల్లి అప్పారావు, నంబూరి మురళీకృష్ణ షేక్ సైదా మహంకాళి వెంకట శ్రీనివాసరావు ఇన్ స్టైల్ రాము, ఒట్టే సైదులు మహిళా సభ్యురాలు వనపర్తి కళావతి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ఎం డీఈవో లకు జీవో నెంబర్ 60 ప్రకారం జీతం 22 వేల 750లు చెల్లించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్



కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు అతి తక్కువ జీతాలు చెల్లించటం అన్యాయమని, డిగ్రీలు పాసై ఉద్యోగ అర్హత పొంది సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక అయినటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం 22750 రూపాయల జీతం రావలసి ఉండగా వారికి కేవలం 15 వేల జీతం మాత్రమే చెల్లించటం ఎన్ హెచ్ ఎం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. నేడు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల ధర్నా కోటీలోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్సి లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి అన్ని ఆన్లైన్ వర్కులను చేయటం జరుగుతుందని గత అనేక సంవత్సరాలుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న గతంలో జీవో నెంబర్ 510లో గత ప్రభుత్వం అన్యాయం చేసింది అని ప్రస్తుత ప్రభుత్వమైన కనీస వేతనాల జీవో అయినటువంటి





60 ని అమలు చేసి ఈ ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు తెలియజేశారు. ఈ స్కీములో కొద్ది మంది ఉద్యోగులకు గతంలో అన్యాయం జరిగింది అని అనేక సందర్భాలలో అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ వారి జీతాల పెంపుదలకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని ఉన్నత విద్య చదివినటువంటి డీఈవోలు కేవలం 15 వేల రూపాయలకు ఉద్యోగం చేయడం ఎంతవరకు సమంజసం అధికారులే ఆలోచించాలి అని వారు పేర్కొన్నారు.అనంతరం యూనియన్ ప్రతినిధులు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ ఆర్వి కర్నల్ ని కలిసి ఈ ఉద్యోగుల సమస్యలపై విచారించి వీరి జీతాల పెంపుదలకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ స్పందిస్తూ జీవో నెంబర్ 60 ప్రకారం జీతం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి ఫైల్ పంపిస్తానని యూనియన్ ప్రతినిధులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లు రాష్ట్ర నాయకులు బత్తుల రాఘవేంద్ర, అఖిల్ గౌడ్, వంగ స్వాతి, ప్రవీణ్, శ్రీదేవి, సౌజన్య, శ్రీకాంత్, ఇమ్రాన్, సౌమిత్రి, ప్రవీణ, సిద్దు, నాగార్జున, రాజశేఖర్, అనిత కళ్యాణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు నిర్వహించాలి. జిల్లా కలెక్టర్.



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్ జరుగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం జరిగిన పరీక్షలో 9337 మంది విద్యార్థులకు గాను 8953 మంది విద్యార్థులు హాజరయ్యారని, 384 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7347 మందికి గాను 7116 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1990 మంది విద్యార్థులకు గాను 1837 మంది హాజరు కాగా, 153 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించాలని, మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం ఇవ్వకూడదని తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 7, కొండమల్లేపల్లి.దేవరకొండ మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్ గారి పిలుపు మేరకు మాజీ సర్పంచ్ మరుపాక భారతమ్మ - నారాయణ గౌడ్ గారి కుమార్తె వివాహ మహోత్సవ ( రిసెప్షన్)వేడుకల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు సాయి శివ గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో

# అన్నదాన కార్యక్రమం






ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుదాచేపల్లి రాము(పోస్టల్ ఏజెంట్) మణి మానవుడు అయాన్స్ విరాట్ పుట్టినరోజు సందర్భంగా మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సౌత్ ఆఫ్రికాలో పుట్టినరోజులు వేడుకలు జరుపుకుంటూ ఇండియాలో వారి తాత ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను సేవాసదనంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారికి ఉన్న సేవ గుణం మరువలేని పలువురు ఆనందమయం చేశారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా అనాధాశ్రమాలలో పేదలకు అన్నదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లబోతు ప్రసాదరావు, మువ్వ రామకృష్ణ, జంగా నరసింహారెడ్డి, దాచేపల్లి ముత్యాలు,చెడే రామకోటేశ్వరరావు చల్లా సత్యనారాయణ సామినేని రామనాథం లింగంపల్లి అప్పారావు, నంబూరి మురళీకృష్ణ షేక్ సైదా మహంకాళి వెంకట శ్రీనివాసరావు ఇన్ స్టైల్ రాము, ఒట్టే సైదులు మహిళా సభ్యురాలు వనపర్తి కళావతి గురునాథం తదితరులు పాల్గొన్నారు.



## టి యు జేఏసీ జిల్లా కార్యదర్శిగా

# గట్టు సుధాకర్ నియామకం

వలిగొండ మార్చి 7 ప్రజా గొంతుక ప్రతినిధి

చౌటుప్పల్ మండల్ కేంద్రానికి చెందిన గట్టు సుధాకర్ ను టి యు జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం వలిగొండ మండల కేంద్రంలో అందజేశారు ఈ కార్యక్రమంలో టియుజెఏసి నాయకులు పిట్టల విజయలక్ష్మి కొత్త రామచందర్ రమేష్ లింగయ్య కానుకుంట్ల పుష్ప కోయగూర బాబు యాదయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు

## మహిళల సంక్షేమ కోసం ప్రభుత్వం

# అనేక కార్యక్రమాలు చేస్తున్నది.




ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి జిల్లా కేంద్రం లో మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరచడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మార్చి 8 స అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొట్టమొదట మార్చి 8, 1977 స అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఐడిఓసి హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గారు హాజరు కావడం జరిగింది ఈ మహిళా దినోత్సవ థీమ్ స్త్రీ యొక్క పురోగతి గురించి, మహిళలు ఇంట్లో, బయట కూడా అన్ని రంగాల్లో ముందున్నారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విద్యార్థులకు, జిల్లాస్థాయి డిగ్రీ ప్రథమ స్థాయి సాధించిన విద్యార్థులకు, కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలకి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వివిధ శాఖలు డి డబ్ల్యు ఓ ఆఫీస్, ఐసిపిఎస్, సఖి, అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ హెల్పర్స్ మహిళా ఉద్యోగిని లకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రధానోత్సవం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలు, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది, ఎన్జీవోస్, ట్రాంజెండర్స్ 400 మంది మహిళలకి పైగా హాజరు కావడం జరిగిందిమహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతిభ కనబరుస్తూ, పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఇంటి పనులే కాకుండా బయటి పనులను సైతం నిర్వహిస్తున్నారని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ప్రతీ పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని నియమించడం జరిగిందని, 1100 మంది చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులను నియమించామని తెలిపారు.



# ఈనెల 10న చలో హైదరాబాద్

## సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ మార్చి 7 ప్రజా గొంతుక ప్రతినిధిఈ నెల 10న తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను గుర్తు చేస్తూ టి యు జెఎసి ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుండి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీని జయప్రదం చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన శుక్రవారం టి యు జెఎసి సమావేశంలో మాట్లాడుతూ బలిదానాలతో త్యాగాలతో రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఉద్యమకాలను గుర్తించలేదని ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి రమేష్ కొత్త రామ్ చందర్. గట్టు సుధాకర్ కోయకూర.బాబు కానుకుంట్ల పుష్పలత మంటి..లింగయ్య మొగిలిపాక నరసింహ జోగు యాదయ్య బట్టు యాదయ్య. తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుపాల్ ప్రాథమిక పాఠశాల తూర్పు గూడెంలో శుక్రవారం రోజున స్థానిక స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా కె నివేధిత, మండల విద్యాశాఖ అధికారిగా పి సాయి శంకర్, ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ అమృత,ఆర్ లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న,మధున్నిషా త్రయంబిక హనీష్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్. రమాదేవి ఉపాధ్యాయులు ఎస్.పరమేష్ విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది.

# బాధితులని పరామర్శించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేటనర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం, పలువురికి గాయాలు జరిగాయి.చెన్నారావుపేట మండలం జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయాన్నీ తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాణోత్ ఈర్య,బానోత్ బుజ్జమ్మ,అంగోత్ రాములమ్మ పేషెంట్లను పరామర్శించడం జరిగింది.లిమరణించిన భూక్య, సుఖ్య కుటుంబాలను మరియు చికిత్స పొందుతున్న కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లలతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగిందిఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి సంగెం శంకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు జీడిగడ్డ తండ బిజెపి నాయకులు హరి గారు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 7( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగరంగ వైభవంగాప్రారంభమైనఅంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జ్యోతి ప్రజ్వలన చేసిన బండ్ల జ్యోతిమ్మ కృష్ణమోహన్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ... మహిళలు ఇప్పుడున్న సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. ప్రతి ఒకరు స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం సంస్కృతి అన్నారు. స్త్రీలు అన్ని రంగాలలో పనిచేస్తు... ఉన్నంత స్థానాలలో గొప్ప గొప్ప స్థాయిలలో కూడా ఉన్నవారు అని గుర్తు చేశారు. ఉదాహరణకు భారతదేశ మాజీ రాష్ట్రపతి ప్రతిభ పాటిల్ ఇలాంటి ఎంతోమంది గొప్ప గొప్ప హోదా లో ఉన్నారు.స్త్రీలను ప్రతి కుటుంబాలలో చదివించాలి చదువు వల్ల వారి జ్ఞానం పె రుగుతుంది వారి ఉన్నంత శిఖరాలకు చేరుకుంటారు అన్నారు. భారతదేశంలోనే స్త్రీలు అంటేనే ఒక పుట్టింటి ఆడపడుచు అనేగొప్ప సంస్కృతి అని ఆయన గుర్తు చేశారు. అలాగే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒకరు మహిళలు ఇక్కడ వచ్చిఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రత్యేకమైన కృత్యాలు ప్రదర్శన చేశారు.



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అనుక్షణం ప్రజల బాధలు తీర్చాలనే ఆలోచన

అనునిత్యం నియోజకవర్గం అభివృద్ధి కోసం తపన

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంకల్పబలం కరువు నేలకు కృష్ణా జలం

నడి ఎండాకాలంలో గ్రామాలకు నదీజలాలు- ఆనందం వ్యక్తం చేస్తున్న జనాలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్మునుగోడు మండలంలో నెర్రెలు బారిన పొలాలకు, గొంతెండుతున్న జీవులకు, అడుగంటుతున్న భూగర్భ జలాలకు కృష్ణా జలాలతో ఆయువు పోస్తున్న మునుగోడు శాసనసభ్యులు రాజ గోపాల్ రెడ్డి.తమ భూముల్లోకి కృష్ణ జలాలు రావడంతో ఆనందంతో రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం పూలాభిషేకం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు.మునుగోడు మండల ప్రజల దాహార్తి తీర్చడానికి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి కిలోమీటర్ మేర సొంత ఖర్చులతో కాలువ తవ్వించడంతో మునుగోడు మండల గ్రామాల్లో కృష్ణ నీళ్లు పరవళ్ళు తొక్కుతున్నాయి. వేసవికాలంలో రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణం లో ఒకవైపు పంటలు ఎండిపోతున్నాయి మరోవైపు తాగునీటి కూడా కటకట ఏర్పడింది.దీంతో మునుగోడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ సమస్యను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని కోరారు. అయితే మునుగోడు మండలంలోని గ్రామాలకు కృష్ణా జలాలు రావడానికి ఎటువంటి కెనాల్ సౌకర్యం లేకపోవడంతో యుద్ధ ప్రాతిపదికన తన సొంత డబ్బులతో కిలోమీటర్ మేర కాలువ తవ్వించారు.ఈ కాలువ ద్వారా ఇప్పటికే చిట్యాల మండలం నేరడ గ్రామం, ఎలికట్టే గ్రామాలలో ఉన్న చెరువులోకి నీరు చేరింది.అక్కడినుండి ఈరోజు మునుగోడు మండలం రత్తిపల్లి , పులిపల్పుల, గంగోరిగూడెం, కల్వ లపల్లి గ్రామాలకు కృష్ణా జలాలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కృష్ణా జలాలు తమ భూములను తడపడంతో గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి సంతోషంతో పాలాభిషేకం పూలాభిషేకం నిర్వహించారు. రైతులుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంకల్ప బలం వల్లనే తమ గ్రామాలకు కృష్ణ జలాలు వచ్చాయని ఆయన మేలు ఎప్పటికీ మర్చిపోలేమని ఈ భూమి ఆకాశం ఉన్నన్ని నాళ్ళు ఆయన పేరు చిరస్థాయిగా మునుగోడు మండల ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని తెలిపారు.

# గ్రామపంచాయతీలలో బకాయి పడిన వేతనాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేటతెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటూ గారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బ దాసి అశోక్ మాట్లాడుతూ వివిధ పంచాయతీలలో బకాయి వేతనాలు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు బకాయి పడ్డాయని రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల వలెవేతనాలు చెల్లిస్తామని చెప్పినప్పటికీ వేతనాలు చెల్లించబడలేదు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ అట్టి ప్రకటన అమల్లోకి రాలేదని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం అనేక పోరాటాల నిర్వహిస్తున్న దాటవేత ధోరణి అవలంబిస్తుందని రాష్ట్రంలోని అన్ని వర్గాలలో మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కట్టు బానిసల్లా ఉండే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకువచ్చి ఆదివారం సెలవులు .పండుగ సెలవులు. సమయపాలన .ఇటువంటి అమలు కాకుండా దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ఏ శాఖలో లేని విధానాలను ఈ శాఖలో తీసుకొని వచ్చి పంచాయతీ సిబ్బంది ని చాలా ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఈ పంచాయతీ ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని రాబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఏవిధంగానైతే అమలుకు తీర్మానం చేశారో రాష్ట్రంలో 90 శాతం దళితులు ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగుల పట్ల ఇబ్బందికరంగా ఉన్నటువంటి 51 జీవోను సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి గారె చొరవ చూపి చర్యలు చేపట్టాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దుకై అసెంబ్లీలో ప్రకటన చేయాలని పంచాయతీ సిబ్బందికి న్యాయం చేయాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రతి కార్మికుడి కుటుంబం వీధిన పడకుండా 15 లక్షలు అమలు చేయాలని కోరుతూ బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో ఎండల తీవ్రత బాగా పెరిగినందున ఒక్క పూట పనులకు సిబ్బందికి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జన్ను రమేష్ ,కంచె దూడయ్య తుమ్మల పెల్లి ఎల్లమ్మ, ఎస్కే అంకుష్ ,సురేష్ , సాంబయ్య రాజు , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

జిల్లా పాస్టర్స్ ఫెలోషి అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్



ప్రజా గొంతుక న్యూస్,(మార్చి7) సూర్యాపేట: భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పాస్టర్స్ ఫెలోషి అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్ అన్నారు. చివ్వెంల మండలం ఐలాపురం గ్రామంలో లూథరన్ చర్చిలో మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పెరిక దాస్ కలకొండ్ల పాల్ అధ్యక్షతన జరిగిన మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగపు హక్కులని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరులపై ఉందని క్రైస్తవులు ముస్లిమ్స్ దళితులు, ఎస్టీలు, బీసీలు, ఏకమై రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఇప్పటికే పాలకులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు పాలన ఉందని, దేశ ప్రజలు తమ స్వేచ్ఛను కోల్పోతున్నారని ఇప్పటికే దేశం మతోన్మాదుల అరాచకాలకి అనేకులు బలవుతున్నారని ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26, ప్రకారంగా పౌరుడు స్వేచ్ఛగా ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు అని ఆ మతం గురించి తాను ప్రచారం చేసుకోవచ్చు అని ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. రాజ్యాంగం చెప్తే దేశంలో కొన్ని రాష్ట్రాలలో మత నిరోధక మతమార్పిడిల చట్టాన్ని తీసుకొచ్చి దేశ పౌరులని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తమ హక్కుని తమ స్వేచ్ఛని పౌరులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మేధావులు రాజకీయ పార్టీలు కుల సంఘాలు క్రైస్తవులు ముస్లింలు బహుజనులు ఏకమై రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాల్మన్ లింగ నాయక్, సహాయ కార్యదర్శి నిమ్మనగోటి జీవరత్నం, గౌరవ అధ్యక్షులు కోట నిర్మల బాబు, రూరల్ అధ్యక్షులు జి సొలోమోను రాజు, తుంగతుర్తి నియోజకవర్గం కోశాధికారి కోట యోహాను, మండల అధ్యక్షులు పెరికదాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలేబు, ఉపాధ్యక్షులు జ్యోతి నాయక్, ప్రధాన కార్యదర్శి కలకొండ్ల పౌల్, సహాయ కార్యదర్శి అబ్రహం, కోశాధికారి రమేష్ నాయక్, కన్వీనర్ యోహాన్, పాస్టర్ కోట సామెల్, సీనియర్ పాస్టర్ సూర్య నాయక్, పాస్టర్ వెంకన్న, పాస్టర్ కోట యోహాన్, తదితరులు పాల్గొన్నారు

# 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ రాష్ట్ర స్థాయి క్రీడలలో రాణించిన అక్షయ స్కూల్ విద్యార్థులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్గొండ జిల్లా: మార్చి: 07



1) 2024 ఆగష్టులో నిర్మల్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 3వ సబ్ జూనియర్ నెట్‌బాల్, ఫాస్ట్ ఫైవ్ క్రీడలలో నల్గొండ జిల్లా జట్టుకు మన అక్షయ పాఠశాల విద్యార్థి కే.చంద్ర శేఖర్పాల్గొని, అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి జిల్లా జట్టుకు ద్వితీయ బహుమతి పొందడంలో కీలకపాత్రపోషించాడు.2) 23-25, 2024 నవంబర్ లో మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో నిర్వహించిన 68వతెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ లో అండర్ -17 నెట్ బాల్ విభాగంలో మన అక్షయపాఠశాల విద్యార్థులైన షేక్.సనావుల్లా, కే.చంద్ర శేఖర్ లు మంచి ప్రదర్శన చేసి జిల్లా జట్టుకుతృతీయ బహుమతి సాధించారు. వీరు ఇరువురినీ మన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించడం జరిగింది.3) 9-11, 2024 డిసెంబర్ లో కరీంనగర్ లో జరిగిన 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్అండర్-14 బాలుర విభాగంలో మన జిల్లా తృతీయ బహుమతి పొందడంలో మన పాఠశాలవిద్యార్థులైన ఆర్.జగన్, వి.అశోక్ లు మంచి ప్రదర్శన చేశారు.4) భజరంగ్ దళ్ వారి ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ స్థాయి చెస్ పోటీలలో ద్వితీయబహుమతి సాధించిన మన విద్యార్థిని క్యాథరిన్ సెబాస్టియన్5) 68 స్కూల్ గేమ్స్ విభాగంలో అండర్ -14 బాలికల విభాగంలో నల్గొండ జిల్లా జట్టు నుండి రాష్ట్రస్థాయి క్రీడలలో ఆర్.గీత, షేక్.షఫియా లు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారు.6) ఎస్ఎఫ్ఐవారు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలలో మన అక్షయ పాఠశాల తృతీయబహుమతి సాధించడం జరిగింది.7) 20-23, 2025 జనవరిలో వికారాబాద్ లో తెలంగాణ రాష్ట్ర 34వ సబ్ జూనియర్ కబడ్డీపోటీలలో మన నల్లగొండ జిల్లా జట్టు చాంపియన్ గా మొదటి బహుమతి పొందడంలో మిఖ్యపాత్ర పోషించిన మన పాఠశాల విద్యార్థి కే.శివమణి8) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ మహిళ విభాగం మన జిల్లా ప్రథమబహుమతి సాధించడం జరిగింది. మన జిల్లా ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. మన జిల్లాజట్టుకు ఆర్.గీత మన పాఠశాల నుండి పాల్గొనడం జరిగింది.9) స్కూల్ గేమ్స్ లో ఖో-ఖో విభాగం లో ఎన్.మణికంఠ, ఆర్.అనిల్ లు, వాలీబాల్ లో నాగరాజు,కబడ్డీలో ఎస్.గణేశ్ లు పాల్గొన్నారని తెలియజేస్తున్నాము.10) అండర్-9 రన్నింగ్ విభాగంలో జిల్లా ద్వితీయ బహుమతి సాధించిన మన 3వ తరగతివిద్యార్థిని ఎస్.వెరోనికపాల్గొన్నారుజి



## వివాహానికి ఆర్థిక సాయం

## అందించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 7: మెదక్ జిల్లా.శివంపేట మండలం,భోజ్యతాండ లో మాలోత్ రామ్ సింగ్ కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను అక్షంతలతో ఆశీర్వదించినా, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాలోత్ రాజు శివంపేట్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ రాజు నాయక్, శివంపేట్ పైనం యాదగిరి, మెగావత్ జగన్, బద్దు, గోపి, మెగావత్ బీమా, మాలోత్, గోపి, తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ మాధవరెడ్డి ఆశయ

## సాధన కోసం కృషి చేస్తాం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌతుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి వర్యులు అందరి అభిమాన నాయకుడు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 25 వర్ధంతి సందర్భంగా మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్యాంసుందర్ మాట్లాడుతూ మాధవన్న ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు రాష్ట్ర హోం మంత్రిగా,వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా,పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు.అయన చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయి అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నెల్శికంటి శంకరయ్య, సత్యబోయిన మల్లేష్,గుండ్ల లింగస్వామి,బుర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## బచ్పన్ ప్రైమరీ స్కూల్లో ఉమెన్స్ డే సెలబ్రేషన్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బచ్పన్ ప్రైమర్ స్కూల్లో ఉమెన్స్ డే సెలబ్రేషన్ ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,మాజీ కౌన్సిలర్ శ్రీమతి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి కామిశెట్టి శైలజ భాస్కర్,డాక్టర్ శ్రీమతి అలివేల పాల్గొన్నారు.

## 9న జరిగే టాలెంట్ టెస్ట్ ను

## విజయవంతం చేయండి

/ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించబోయే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను పదో తరగతి విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.అదేవిధంగా బోర్డ్ ఎగ్జామ్స్ దగ్గర పడుతున్న సమయంలో మీలో ఒక భయాన్ని పోగొట్టడానికి ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నాం ఈ టాలెంట్ టెస్ట్ కు గ్రామస్థాయిలో ఉన్న విద్యార్థులు ప్రైవేట్ కళాశాల విద్యార్థులు అందరు పాల్గొని ఈ టాలెంట్ విజయవంతం చేయాలని కోరుతున్నాము ల్.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు,దోనూరు శ్రావణ్ మండల సహాయ కార్యదర్శి సావిత్రి మనోజ్, మండల నాయకులు వరుణ్, సాగర్ రామ్,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ కు బదులుగా

# యూనిక్ డీజేబిలిటీ ఐడి యుఐడి కార్డును కేటాయించాలని....



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 7( ప్రజా గొంతుక):దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి దివ్యాంగునికి సదరం సర్టిఫికెట్ కు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి (యు డి ఐ డి ) కార్డును కేటాయించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దివ్యాంగులకు యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (యుడిఐడి ) జారీ విధానంపై ఏర్పాటుచేసినఅవగాహనసదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి, విద్య, పెన్షన్ల కోసం దేశవ్యాప్తంగా ప్రయోజనం పొందే విధంగా సదరం సర్టిఫికెట్ కు బదులు యూనిక్ డిసేబులిటీ ఐడీ కార్డును ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్డుదేశవ్యాప్తంగాఉపయోగపడుతుందని తెలిపారు. మార్చి 2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి యు డి ఐ డి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇంతకుముందు సదరం క్యాంపుల ద్వారా 7 రకాల అంగవైకల్యాలకు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేయబడేవని అన్నారు. ఇకనుండి సదరం బదులు యూడిఐడి పోర్టల్ లో లబ్దిదారులు స్వయంగా గానీ,



లేదా మీ సేవ కేంద్రాల ద్వారా గానీ వారి పూర్తి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.అర్హులైన లబ్ధిదారులకు యూడీఐడీ కార్డులు స్పీడ్పోస్ట్ద్వారానేరుగాదివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు లేదా స్వయంగా ఆన్ లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు.ఇప్పటికే సదరం సర్టిఫికేట్ ఉన్నదివ్యాంగులు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్, ఇతర ప్రయోజనాలనురాష్ట్రంలోయధావిధిగా పొందగలుగుతారని, అయితే ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే యూడీఐడీ కార్డు తప్పనిసరి అని తెలిపారు. మార్చి 1, 2025 నుండి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు యూడీఐడీ పోర్టల్ %ఃఃః.ంఘుజశ్రీఖఎఘఅఘతీిఎ.స్త్రశీజ.ఱఅ% ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై సదరం సర్టిఫికేట్ జారీ చేయబోరని తెలియజేశారు.తాత్కాలిక అంగ వైకల్యము ఉన్న దివ్యాంగులు తమ సదరం సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకునేటప్పుడు కచ్చితంగా యూడీఐడీ పోర్టల్ ద్వారాదరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు, యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు సమర్థవంతంగా సేవలను అందించినట్లయితేఅర్హులైన ప్రతి దివ్యాంగుడు ప్రభుత్వ పథకాలను సులభంగా పొందేందుకు %ఖఱ×ఱ% కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.మండలాల్లోఎంపీడీవోలు, ఎంపీయంలు దివ్యాంగులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డి.డబ్ల్యూ.ఓ. సునంద, మెడికల్ సూపరింటెండెంట్ డా.ఇందిర,ఇంచార్జ్ డిపిఓ నాగేంద్రం, ఎంపీడీవోలు, ఏపీఎంలు, మీసేవకేంద్రాలనిర్వాహకులు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాధవరెడ్డి సేవలు మరువలేనివి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా కాస్య విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మునుగోడు నియోజకవర్గం మరియు చౌటుప్పల్ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ఇంకా కూడా మరో లేదు.ఈ ప్రాంతం నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన రాష్ట్ర హోం శాఖ మంత్రిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేసినటువంటి మహానీయుడు ప్రజల హృదయాలలో నిలిచినటువంటి ఎలిమినేటి మాధవరెడ్డి చిరస్మరణీయులని అన్నారు.గ్రామాలకు వెళ్ళినప్పుడు కనిపించే పాఠశాలలు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు రహదారులు మొదలగు అభివృద్ధి పనులు కనిపిస్తాయి.అన్ని మండలాలలో మండల పరిషత్ కార్యాలయాలు ఎమ్మార్వో కార్యాలయాలు హాస్పిటల్స్ పాల సెంటర్లు అలాగే లక్కారం కాలువ నిర్మాణ వలన చౌటుప్పల ప్రాంతంలో నీటి సమస్య కొంత తీరినది నల్లగొండ జిల్లాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొచ్చిన అభివృద్ధి ప్రదాత నల్లగొండ ముద్దుబిడ్డ మాధవరెడ్డి తరపున వచ్చినటువంటి మంత్రి పదవులకు వన్నెతెచ్చిన మహా నాయకుడు ప్రజాసమస్యలో ప్రాంతాల అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేసిన మాధవరెడ్డి.వారి ఆశ సాధన కోసం ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాటించాలని కోరినారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పరకాల వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మారగోని అశోక్ గౌడ్ సీనియర్ నాయకుడు గుమ్మడి అంజిరెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి మండల ఉపాధ్యక్షులు గోషిక పాండు ప్రధాన కార్యదర్శి సిలైవేరు రాజు మండల తెలుగు రైతు అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి బండారు శంకరయ్య బోసి నరసింహా నూనె వెంకటేష్ గుర్రం నరసింహా సింగిరెడ్డి సురేందర్ రెడ్డి తెగులు ఐలయ్య దాచేపల్లి శ్రీమన్నారాయణ ఉపేంద్ర చారి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సర్మనీ

**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**

నారాయణపురం పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు చిన్నారి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,పాఠశాల చైర్పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకొని ఒకటవ తరగతి లోకి విచ్చేస్తున్న విద్యార్థులకు మరియు ఐదవ తరగతి పూర్తిచేసుకుని ఆరవ తరగతి లోకి అడుగిడుతున్న విద్యార్థి విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లును అదేవిధంగా క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ బహుమతులను, సర్టిఫికెట్లను స్థానిక పెద్దలు జెక్కిడి మధు సూదన్ రెడ్డి, మరియు జెక్కిడి సుదర్శన్ రెడ్డి గారల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనిల్ రెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ సలహాదారు శ్రీ బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులకు కూడా ఉన్నత స్థాయి విద్యనందించాలనే లక్ష్యంతో గ్రీన్ గ్రోవ్ సంస్థలు పనిచేస్తున్నాయని తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లక్ష్మి మురళి మౌనిక స్వప్న రెడ్డి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ప్రజా గొంతుక మార్చి 7 డివిజన్ ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

డిండి మండలం నిజాం నగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అమరేందర్, రవి లు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించి పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులగానే కగా వివిధ హోదాల్లు నిర్వహించారు. కలెక్టర్ గా అక్షయ, డీఈఓ గా చందన, ఎమ్మెల్యేగా రిషి,ఎమ్మార్వో గా ప్రియదర్శిని,ఎంఈఓ గా మేఘన, డాక్టర్ గా హిమశ్రీ, ప్రధానోపాధ్యాయునిగా అశ్వంత్, మిగతా విద్యార్థులు టీచర్లుగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఉప్పల్ నల్లచెరువును కబ్జాల నుంచి కాపాడండి

భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోండిచెరువు పరిరక్షణకు చుట్టూ కంచెను నిర్మించండి
ఇళ్లు, ప్లాట్లు కోల్పోయే వారికి పరిహారం చెల్లించండిహైడ్రా కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి
ఉప్పల్ నల్లచెరువును కబ్జాల నుంచి కాపాడండిభూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోండి
చెరువు పరిరక్షణకు చుట్టూ కంచెను నిర్మించండిఇళ్లు, ప్లాట్లు కోల్పోయే వారికి పరిహారం చెల్లించండి
హైడ్రా కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం 7 ఫిబ్రవరి 2025







ఉప్పల్ న్యూస్ (ప్రజా గొంతుక ప్రతినిధి) ఉప్పల్ నల్లచెరువు 2007కు పూర్వం నిండు కుండ వలె ఉండేదని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. నేడు చెరువు మూడు వైపులా కబ్జాలకు గురయిందన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని చెరువు పరిరక్షణకు కంచెను నిర్మించాలని కోరారు. చెరువు పరిరక్షణకు పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు. ఉప్పల్ నల్లచెరువు పరిరక్షణపై కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పలు విషయాలను వివరించారు.నల్లచెరువు వరంగల్ జాతీయ రహదారి పక్కన సుమారు 120 ఎకరాల విస్తీర్ణంతో కళకళలాడుతూ ఉండేదన్నారు. ఉప్పల్, మేడిపల్లి రెవెన్యూ(గతంలో ఘట్‌కేసర్) మండలాల పరిధిలో ఉందన్నారు. ఇది ఉప్పల్, బోడుప్పల్ ప్రాంతాలకు మధ్యలో ఉందని తెలిపారు. నల్ల చెరువు ఎప్పుడు నిండుగా ఉండటంతోనే ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటకుండా కాపాడుతుందన్నారు.2007 ముందు పద్ధతి ప్రకారం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను రెవెన్యూ, ఇరిగేషన్, లేక్స్ విభాగం, హెచ్‌ఎండీఏ విభాగాల అధికారులు సంయుక్తంగా గుర్తించేవారని గుర్తు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన హద్దు రాళ్లను కూడా పెట్టేవారన్నారు. 2008 నుంచి బోడుప్పల్ వైపుకు నల్లచెరువులో కబ్జాలు మొదలయ్యాయి. అయినప్పటికీ నాడు ఘట్‌కేసర్ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.–ఉప్పల్ రెవెన్యూ విభాగం అధికారులు ఘట్‌కేసర్ వారి మీద నెట్టేసి తమకేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ వచ్చారన్నారు. పొత్తుల చెరువు కావడంతో ఉప్పల్, ఘట్‌కేసర్ రెవెన్యూ విభాగాల అధికారుల సమన్వయ లోపం, నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు మొదలయ్యాయని గుర్తు చేశారు. రెండు ఏళ్లల్లోనే బోడుప్పల్ వైపుకు ఏకంగా చెరువును పూడుస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.2011లో మరో కొందరు బోడుప్పల్ వైపు చెరువులో రాత్రికి రాత్రే మట్టిపోసి పూడ్చేసి కబ్జాకు పాల్పడ్డారన్నారు. నాటి తహశీల్దార్ లచ్చిరెడ్డి ఈ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు బనాయించారని గుర్తు చేశారు. పూర్తి స్థాయిలో చెరువును సర్వే చేయించి కబ్జాలను గుర్తించారని తెలిపారు. దీనికి సంబంధించిన మ్యాప్‌లను సైతం సిద్ధం చేయించారన్నారు.2017–18లో గత ప్రభుత్వం చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.11 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. చెరువులో అభివృద్ధి, సుందరీకరణ పనులను ఏమీ చేపట్టలేదన్నారు. చెరువు మధ్యలో నుంచి కట్ట(బండ్)ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. పనులు చేయకపోగా నిధుల వృధాతో పాటు చెరువు కబ్జాకు తెర లేపారని గుర్తు చేశారు. దీంతో చెరువు మూడు వైపులా సుమారు 35 ఎకరాలకు పైగా చెరువు భూమి కబ్జాకు గురవుతూనే ఉందన్నారు. కొందరు చెరువులో మట్టిపోసి అద్దెలకు ఇచ్చుకొని లక్షల రూపాయలు ఈ రూపంలో తీసుకుంటున్నారని తెలిపారు. బోడుప్పల్ వైపుకు మళ్లీ ఇళ్ల నిర్మాణాలను చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. నల్లచెరువు లోపల ఒకరు ఏకంగా మట్టిపోసి ఓ ప్రార్థన మందిరాన్ని కూడా నిర్మించినప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు. మందిరం ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చెరువుకు మూడు వైపులా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వివరించారు. చిన్న చిన్న ప్లాట్లను చేసి పేదలకు అమ్ముతు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. చెరువును ఇప్పుడు కాపాడకపోతే మిగిలే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రెవెన్యూ, ఇతర విభాగాల వద్ద తప్పుడు మ్యాప్‌లు ఉన్నాయన్నారు. 2010–11కు పూర్వం ఉన్న మ్యాప్‌లను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చెరువులో ఉన్న కబ్జాలను తొలగించాలన్నారు. చెరువు పరిరక్షణకు చెరువు మధ్యలో ఉన్న బండ్(కట్ట) బయట హద్దులను గుర్తించి చెరువు చుట్టూ పరిరక్షణకు కంచెను ఏర్పాటు చేయాలని కోరారు.ఉప్పల్ నల్లచెరువు 2007కు పూర్వం నిండు కుండ వలె ఉండేదని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. నేడు చెరువు మూడు వైపులా కబ్జాలకు గురయిందన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని చెరువు పరిరక్షణకు కంచెను నిర్మించాలని కోరారు. చెరువు పరిరక్షణకు పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు. ఉప్పల్ నల్లచెరువు పరిరక్షణపై కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పలు విషయాలను వివరించారు.నల్లచెరువు వరంగల్ జాతీయ రహదారి పక్కన సుమారు 120 ఎకరాల విస్తీర్ణంతో కళకళలాడుతూ ఉండేదన్నారు. ఉప్పల్, మేడిపల్లి రెవెన్యూ(గతంలో ఘట్‌కేసర్) మండలాల పరిధిలో ఉందన్నారు. ఇది ఉప్పల్, బోడుప్పల్ ప్రాంతాలకు మధ్యలో ఉందని తెలిపారు. నల్ల చెరువు ఎప్పుడు నిండుగా ఉండటంతోనే ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటకుండా కాపాడుతుందన్నారు.2007 ముందు పద్ధతి ప్రకారం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను రెవెన్యూ, ఇరిగేషన్, లేక్స్ విభాగం, హెచ్‌ఎండీఏ విభాగాల అధికారులు సంయుక్తంగా గుర్తించేవారని గుర్తు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన హద్దు రాళ్లను కూడా పెట్టేవారన్నారు. 2008 నుంచి బోడుప్పల్ వైపుకు నల్లచెరువులో కబ్జాలు మొదలయ్యాయి. అయినప్పటికీ నాడు ఘట్‌కేసర్ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.–ఉప్పల్ రెవెన్యూ విభాగం అధికారులు ఘట్‌కేసర్ వారి మీద నెట్టేసి తమకేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ వచ్చారన్నారు. పొత్తుల చెరువు కావడంతో ఉప్పల్, ఘట్‌కేసర్ రెవెన్యూ విభాగాల అధికారుల సమన్వయ లోపం, నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు మొదలయ్యాయని గుర్తు చేశారు. రెండు ఏళ్లల్లోనే బోడుప్పల్ వైపుకు ఏకంగా చెరువును పూడుస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.2011లో మరో కొందరు బోడుప్పల్ వైపు చెరువులో రాత్రికి రాత్రే మట్టిపోసి పూడ్చేసి కబ్జాకు పాల్పడ్డారన్నారు. నాటి తహశీల్దార్ లచ్చిరెడ్డి ఈ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు బనాయించారని గుర్తు చేశారు. పూర్తి స్థాయిలో చెరువును సర్వే చేయించి కబ్జాలను గుర్తించారని తెలిపారు. దీనికి సంబంధించిన మ్యాప్‌లను సైతం సిద్ధం చేయించారన్నారు.2017–18లో గత ప్రభుత్వం చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.11 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. చెరువులో అభివృద్ధి, సుందరీకరణ పనులను ఏమీ చేపట్టలేదన్నారు. చెరువు మధ్యలో నుంచి కట్ట(బండ్)ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. పనులు చేయకపోగా నిధుల వృధాతో పాటు చెరువు కబ్జాకు తెర లేపారని గుర్తు చేశారు. దీంతో చెరువు మూడు వైపులా సుమారు 35 ఎకరాలకు పైగా చెరువు భూమి కబ్జాకు గురవుతూనే ఉందన్నారు. కొందరు చెరువులో మట్టిపోసి అద్దెలకు ఇచ్చుకొని లక్షల రూపాయలు ఈ రూపంలో తీసుకుంటున్నారని తెలిపారు. బోడుప్పల్ వైపుకు మళ్లీ ఇళ్ల నిర్మాణాలను చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. నల్లచెరువు లోపల ఒకరు ఏకంగా మట్టిపోసి ఓ ప్రార్థన మందిరాన్ని కూడా నిర్మించినప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు. మందిరం ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చెరువుకు మూడు వైపులా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వివరించారు. చిన్న చిన్న ప్లాట్లను చేసి పేదలకు అమ్ముతు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. చెరువును ఇప్పుడు కాపాడకపోతే మిగిలే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రెవెన్యూ, ఇతర విభాగాల వద్ద తప్పుడు మ్యాప్‌లు ఉన్నాయన్నారు. 2010–11కు పూర్వం ఉన్న మ్యాప్‌లను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చెరువులో ఉన్న కబ్జాలను తొలగించాలన్నారు. చెరువు పరిరక్షణకు చెరువు మధ్యలో ఉన్న బండ్(కట్ట) బయట హద్దులను గుర్తించి చెరువు చుట్టూ పరిరక్షణకు కంచెను ఏర్పాటు చేయాలని కోరారు.

## బీటీ రోడ్డు పనులు పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం ఆళ్లపాడు టూ కలకోట బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఆళ్ల పాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్లపాడు టు నారాయణపురం బీటీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తిచేసుకుని ఆలపాడు టూ కలకోట బీటీ రోడ్డు పనులు శరవేగంగా నడుస్తున్న సందర్భంగా అదేవిధంగా ఆలపాడు టు మధిర డబల్ రోడ్డు మోటమర్రి టు ఆలపాడు బీటీ రోడ్డు ఆలపాడు టు రావినూతల బీటీ రోడ్డు గ్రామంలో సిసి రోడ్లు గత పది సంవత్సరాలుగా గ్రామం అభివృద్ధికి నోచుకోలేదు ఎవరూ పట్టించుకోలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి గ్రామ ప్రజలు రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మధిరనియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు మందడపు రవి గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం వేల్పుల రమేష్ మరీదు బరకయ్య మల్లాది లింగయ్య మరీదు నాగభూషణం మందా రామారావు మర్రి గోపాలరావు మరీదు ప్రసాద్ రామిశెట్టి కృష్ణ వేల్పుల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి కి ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం




త్రివేణి పాఠశాల అత్యున్నత విద్య ప్రమాణాలతో నిర్దిష్టమైన ప్రణాళికలతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో మార్గ నిర్దేశకులుగా సుశిక్షితులైన అధ్యాపక బృందంతో రాణించినందుకుగాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపికలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బ్రిలియంట్ ఒలంపియాడ్ ఐ బి ఓ వారు 2024–2025 విద్యా సంవత్సరానికి గాను స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు తో త్రివేణి అధ్యాపక బృందమును సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాయుడు సత్యనారాయణ గారు హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గారు మరియు అతిరథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మ్యాథ్స్ సైన్స్ విభాగాల్లో త్రివేణి విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు మ్యాథ్స్ ఒలింపియాడ్ లో ఏ.నందన్ మరియు సైన్స్ ఒలింపియాడ్ లో టి.డింపు డిస్ట్రిక్ట్ మెరిట్ అవార్డులను చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని అవార్డులను పొందాలని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు గారు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధిర లో పర్యటించిన ఖమ్మం యం పి రామసహాయం రఘురాం రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మధిర లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనీటి విందుకు హాజరయ్యారు. విచ్చేసిన ఎంపీ కి డా.కోట రాంబాబు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఇటీవలే కె వి ఆర్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించిన సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధిర ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలను పరిశీలించారు. మరియు మధిర లో ఇంతకముందు నిలిపిన రైళ్ళను మళ్ళీ పునరుద్ధరించాలని మరియు ఆగని కొన్ని సూపర్ ఫాస్ట్ రైళ్ళను కూడా మధిర లో నిలిపేలా చూడాలని ఎంపీ ని కోరారు. రైల్వే మంత్రి తో మాట్లాడి మధిర నియోజకవర్గం మీద ప్రత్యేక దృష్టి సారిస్తాను అని, అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మరియు రైళ్ల హాల్టింగ్ కొరకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, టీ ఏ సి సభ్యులు అమరవాది సత్యనారాయణ రెడ్డి, సత్యం బాబు, కటికల సీతారామి రెడ్డి, కర్నాటి రామారావు, యర్లగుంట రమేష్, చావలి రామరాజు సంగయ్య, కపిలవాయి సత్యనారాయణ రాజు లక్ష్మారెడ్డి దేవిడ్ కోట జయరాజు అక్కినపల్లి నాగేశ్వరరావు, బాహాటం శ్రీనివాసరాజు కాశి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 07 (ప్రజాగొంతుక):



డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్డిపి అండర్ హెచ్ సిటీలో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని అన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతావాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కాంట్రాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు జయముఖి - ఇంజనీరింగ్ కళాశాల.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 07 మార్చి 2025.

చెన్నారావుపేట మండలం పరిధి లోని జయముఖి లిఇంజనీరింగ్ కళాశాల లో తేది 07-03-2025 శుక్రవారం రోజున కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని , మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ముఖ్య అతిధి గా విచ్చేసిన డాక్టర్ కీర్తి రెడ్డి గారు ప్రారంభించి మాట్లాడుతూ, “సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర కీలకం. ఇంజనీరింగ్ వంటి సాంకేతిక విద్యలో కూడా అమ్మాయిలు పెద్ద సంఖ్యలో రాణించడం అభినందనీయమని, మహిళల ఆరోగ్య సమస్యలతో పాటు ఆహారం, ఆర్థిక నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె క్లుప్తంగా వివరించారు.అధ్యాపకులు మహిళల సాధికారిత, సమానత్వం గురించి వివరించగా, విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి గారు మాట్లాడుతూ, “మహిళల ఎదుగుదలకు మద్దతుగా నిలిచి, విద్య, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి” అని సూచించి, విద్యార్థినులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.కళాశాల యాజమాన్యం శ్రీ చెంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ “ఇది మహిళల సాధికారతకు మాత్రమే కాక, సమాజంలోని అందరి భాగస్వామ్యానికి గుర్తుగా జరుపుకునే రోజు” అని తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థినులు, ఇతర సిబ్బంది పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.







# అమ్మవారికి ఒడి బియ్యం పట్టు వస్త్రాలు సమర్పించిన కోమటిరెడ్డి లక్ష్మి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

గట్టుప్పల్ మండలం, నామపురం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర సందర్భంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం పట్టు వస్త్రాలు సమర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి అనంతరం నూతనంగా నిర్మించిన రథశాలను ప్రారంభించిన లక్ష్మి రాజగోపాల్ రెడ్డి



# బాధ్యతలను గుర్తుచేస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మంద రాజ్యం బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు.
( మహిళా దినోత్సవ సందర్భంగా స్పెషల్ విశ్లేషణ )
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




అంతర్జాతీయ మహిళా దినోత్సవం లేదా ప్రపంచ కార్మికుల పండుగ ‘మే డే’వంటి ప్రధాన తేదీలు నూతన సంవత్సరంలా సరదాగా చిందులేసే సందర్భాలు కావు. ఈరోజు మనం అనుభవిస్తున్న మెరుగైన జీవనప్రమాణాలకు ఎందరెందరు, ఏఏ సందర్భాలలో, ఎన్నెన్ని త్యాగాలు చేశారో ఇటువంటి సందర్భాల్లోనైనా గుర్తుచేసుకోవాలి. అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో కూడా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, ఆర్థిక సమానత్వానికి నోచుకోని అభాగ్యుల కోసం మన వంతు కృషిగా ఏం చేయగలమనే ఆలోచనలకు పదును పెట్టే అవకాశాలుగా భావించాలి.చారిత్రక సందర్భాలను సామాజిక చైతన్య పూర్వక దిశలో కాకుండా సంబరాలుగా జరుపుకునే విష సంస్కృతి ప్రస్తుత రోజుల్లో చాప కింద నీరులా ప్రవహిస్తుంది. స్త్రీలకు ఓటు హక్కు లేని, ఆస్తి హక్కు లేని, కనీసం ఒంటి నిండా బట్టలు కూడా కట్టుకునే అర్హత లేని, అందరు తినగా మిగిలింది మాత్రమే తినాలన్న నిబంధన నుంచి అన్ని రంగాల్లో శాసించే స్థాయికి మహిళలు చేరుకుంటున్నారు. ఇది దానంతట అది జరిగింది కాదు. ఎందరో త్యాగాల వల్ల, మరెందరివో బలిదానాల వల్ల మాత్రమే సాధించబడిందని మరిచిపోకోదదు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోరాటాలకు ప్రతీక..మహిళా దినోత్సవం రోజున ఒకరికొకరు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలుపుకొని, యాజమాన్యాలు ఇచ్చే చిన్నపాటి బహుమతులు తీసుకోని, సరదాగా కాసేపు ఆటపాటలతో గడిపి కావాల్సిన విందును ఆరగించి, తర్వాత ఇంటికి వెళ్ళడం లాంటివి ఎక్కువ సంతోషాన్ని ఇస్తున్నట్లు అనిపించవచ్చు. ఇలాంటివి చేయకూడదని కాదు. వేరే ఏ సందర్భంలోనైనా ఇలాంటి కార్యక్రమాలు చేయవచ్చు.అయితే, చారిత్రక సందర్భాల ఇతివృత్తాన్ని పెడచెవిన పెడితే ఇలాంటి కార్యక్రమాలకు అవకాశాలు ఎంత మాత్రం ఉండవని గుర్తుంచుకోండి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పోరాటాలకు ప్రతీకగా కాకుండా సంబరాల సందర్భంగా నేటి యాజమాన్యాలు కూడా ఒక పుష్పగుచ్ఛాన్ని తమ దగ్గర నిర్వహిస్తున్న మహిళలకు ఇచ్చి సంతృప్తి పరుస్తున్నారు. యాజమాన్యాల నుండి ఇలాంటి ప్రతిస్పందన కూడా పోరాటాలు సాగినంత కాలం మాత్రమే ఉంటుందని మర్చిపోకూడదు.ఒక్కసారిగా పడిపోయిన జీతాలు..లక్షలకొందితభత్యాలు పొందుతూ పెద్ద పెద్ద కారులలో ప్రయాణిస్తూ, కంపెనీ కంపెనీలలో మంచి హోదాలో ఉన్నవారంతా మహిళా దినోత్సవాన్ని ఒక వాట్సాప్ గ్రీటింగ్‌కు పరిమితం చేశారు. లేదా క్లబ్బుల్లో, స్టార్ హోటళ్ళల్లో సరదా సామూహిక విందులకు కుదించి వేశారు. ఇలాంటి పోకడల వల్ల కావచ్చు పట్టుమని పాతికేళ్లు కూడా ఒక వెలుగు వెలగని సాఫ్ట్‌వేర్ రంగం ఒక్కసారిగా లక్షల్లో జీతాల నుంచి వేలల్లో జీతాలకు పడిపోయింది. ఆయా కంపెనీలలో జరుగుతున్న శ్రమ దోపిడీ(ఎక్స్‌ప్లాయిటేషన్)పై గళం విప్పి ఉంటే ఇప్పుడు ఈ దుస్థితి వచ్చి ఉండేది కాదు.జీతభత్యాలు-వసతులు బాగా పెరిగిపోయిన ప్రభుత్వ రంగాల్లో ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌లలో కూడా ఇలాంటి పోకడలు పెరిగితే చాలా ప్రమాదం. మహిళా దినోత్సవం సందర్భంగా మీటింగ్ ఆ మీటింగ్‌లో ప్రసంగాలు ఎందుకు, ప్రశాంతంగా పసందైన విందు వినోదాలతో రిలాక్స్ అయితే సరిపోదా అనే భావజాలం పెరిగితే అది మొదటికే మోసంగా పరిణమించవచ్చు.మహిళా దినోత్సవాలు లేక మరేదైనా సందర్భంలో వేడుకలను జరుపుకునేటప్పుడు సెలబ్రిటీలైన సినీ తారలను, క్రీడాకారులను, ప్రవక్తలను లేదా కమెడియన్లను, మ్యూజిక్ బ్యాండ్ వాళ్ళను పిలిచి జరుపుకోవచ్చు అని సలహాలు ఇవ్వవచ్చు. కానీ, ఆరోగ్యంగా ఉన్నప్పుడు వ్యాయామం చేస్తే అనారోగ్యం దరిచేరదని అన్నట్టుగానే అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పుడే కనీసం సందర్భోచితంగా ఉంటాయి పోరాటాలను మరువకుండా నిర్వహించినప్పుడే భవిష్యత్‌లో ఎదురయ్యే ప్రమాదాల నుంచి తప్పించుకోగలమని గుర్తుంచుకోవాలి.తమ పిల్లల విషయంలో తల్లిదండ్రుల బాధ్యత.పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం అంటే విద్యాబుద్ధులు నేర్పించి, ఉద్యోగస్తులుగా స్థిరపరిచి, కావాల్సినవన్నీ స్థిరాస్తులు సమకూర్చడమేనని అనుకుంటాం. కానీ, ఇటువంటివి చాలా వరకు పాక్షికంగా మాత్రమే చూడాలి.ఒక మనిషి ఆర్థిక సామాజిక సమానత్వం తాను జన్మించే ప్రదేశాన్ని బట్టి ఉంటుందట. ఒకే సమయంలో అమెరికాలో ఇండియాలో పుట్టిన పిల్లలను చూస్తే అమెరికా పౌరుడికి 80% సంపద ఎక్కువ..! అంటే మన పిల్లలకు సమకూర్చుకోవాల్సినవి విద్య, ఉద్యోగాలు, ఆస్తులు మాత్రమే కాదు. అవన్నీ పుష్కలంగా ఉంచగల సమాజం కూడా ఉండాలి. అలాంటి సమాజం ఏర్పడడానికి జరిగిన కృషిలో మన పాత్ర ఎంత? ఇంకా మిగిలి ఉన్నది ఎంత? ఇలాంటి అవగాహనను పెడచెవిన పెట్టడమంటే మన పిల్లలకు భవిష్యత్తు ప్రమాదాన్ని మనమే కల్పిస్తున్నట్టు. అలాగని అందరూ ఉద్యమకారులుల్లా తిరగబడాల్సిన అవసరం లేదు. కానీ ప్రతి సమూహానికి లభించిన అవకాశాల్లో ప్రతిస్పందించే అలవాటు చేసుకోవాలి.ఆర్థికంగా బాగా స్థిరపడి బాధ్యతలన్నీ తీరిన తర్వాత సామాజిక సమస్యలను చర్చించడానికి కొందరు సుముఖంగా లేరు. అన్యాయాల గురించి పీడితుల గురించి, స్త్రీలపై దళితులపై జరుగుతున్న అత్యాచారాలను ఎవరైనా ఎత్తిచూపితే, ఇలాంటి విషయాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎవరైనా ఎండగడితే ఇవన్నీ మనకు అవసరమా అంటే విసుర్లు వేస్తున్న పరిస్థితులు కూడా రోజుల్లో కనబడుతున్నాయి.నినాదాలివ్వడమో, ప్లకార్డులు ప్రదర్శించడమో, ధర్నాలలో పాల్గొనడం లేదా ప్రత్యక్ష పోరాటాల్లో పాలు పంచుకోవడం వంటివన్నీ ఆర్థికంగా స్థిరపడిన కొందరికి నామోషీగా అనిపిస్తున్నాయి. ఇది చాలా ప్రమాదకరమైన ఆలోచన. మనం చాలా కష్టపడి చదివాం, దానివల్ల మంచి ఉద్యోగం సంపాదించాం, దీంతో మంచి జీతాన్ని పొందుతున్నాం, మనకెందుకు పోరాటాలు, మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు అనే భావన కూడా కొందరిలో కనిపిస్తుంటుంది.పట్టపగల్కైనా సరే పోలీసులు తలుపు తట్టి అసంబద్ధ ప్రశ్నలడిగినప్పుడో లేదా అకారణంగా ఆఫీసులో నిందలు మోపడమో లేదా నిందితులను చేయడమో జరిగినప్పుడు మనకున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాల సంగతి అర్థమవుతుంది. అప్పుడు సంఘము, సమాజము అన్నీ గుర్తుకొస్తాయి. ఇలాంటి సందర్భాల్లో యాజమాన్యం గుర్తుకు రాదు. తిరగబడి పోరాటాలు చేసే నాయకులు వారి సంఘాలు గుర్తుకొస్తాయి.చాలా మెరుగైన సమాజంలో ఉన్నాం, స్త్రీలకు అన్ని రకాల హక్కులున్నాయని భావించేవాళ్లు గుర్తు పెట్టుకోవాల్సిందేమంటే 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళల అక్షరాస్యత ఇంకా 75 శాతానికి కూడా చేరలేదు. 35% గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో సతమతమవుతున్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల్లో 40% కుంటుబడి ఎదుగుతున్నారు. గృహహింస చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా గృహ హింస బారిన పడుతున్న వారి సంఖ్య మాత్రం తగ్గలేదు. ప్రభుత్వ రంగాలు ప్రభుత్వ డిపార్ట్మెంట్‌లో తప్ప ఎక్కడ కూడా స్త్రీలకు పురుషులతో సరిసమానమైన వేతనాలు అందడం లేదు. పెన్షన్ పొందుతున్న వృద్ధుల్లో 30% మంది పురుషులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. 70% మంది మహిళా పెన్షన్‌దారులు తిండికి నోచుకోలేనంత నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఇలాంటి ఘోరాతిఘోరమైన దౌర్జన్యాలను ప్రశ్నించడానికి మనకు సమయం లేకపోయినా అలాంటి సంఘాలకు చేయూతనివ్వడం నేటి అవసరమని మరిచిపోతే ఎలా..?ప్రతిఘటించటం, పోరాటాలు చేయటం ఎవరో ‘అలాగా జనాలు’(నిరుపేదలు) చేసేవి కావని గుర్తుంచుకోవాలి. భవిష్యత్తులో మన సొంత పిల్లలే అలాంటి అలాగా జనంలా మారకూడదనే విచక్షణతో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలాంటి ప్రత్యేక సందర్భాలను జరుపుకోవాలనే చైతన్యం మనల్ని విడిచి పోకూడదు.

# క్రికెట్ టోర్నమెంట్ లో సత్తా చాటిన పెద్దపులి నాగారం

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా కప్ అందుకున్న యువకులు
ఫ్రెండ్స్ సిసి యూత్ పెద్దపులినాగారం టీం విజేతలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యువకులు శంషాబాద్ మండలం పెద్దషాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ సిసి యూత్ యువకులు తమ సత్తా చాటడం జరిగింది క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచి.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే.. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా... కప్పు అందుకోవడం జరిగింది ఏ గ్రామానికి వెళ్లిన క్రికెట్ టోర్నమెంట్లలో పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన యువకులు.. మొదటి స్థానంలో గెలుపొందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఫ్రెండ్స్ సిసి యూత్ టీం యువకులు... దేశపగ జయేందర్, భాగం కుమార్, జెల్ల.కార్తీక్, మాధవ్, మంగమూరి రఘు, కుండే పవన్, సయ్యద్ రషీద్, టేకుమల విగ్నేష్, కావలి శ్రీశైలం, దేశపగ విగ్నేష్, ఎండి అఫ్రోజ్, ఎండి ఖజా, కే చందు, కే కళ్యాణ్, బూర్గుల ప్రశాంత్, ఈ యొక్క టీం లీడర్స్ ని గ్రామస్తులు అభినందించారు ఫైనల్ మ్యాచ్ లో 23 బాల్స్, 55 రన్స్ తో భాగం కుమార్, ఈ యొక్క మ్యాచ్ ని గెలుపు దిశగా కొనసాగించడం జరిగింది



# మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో ముందుకు సాగుదాం
పి ఓ డబ్ల్యు నాయకురాలు మడకం విజయ ప్రజా గొంతుక మార్చి 7 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండల పరిధిలో కొత్త జిన్నెలగూడెం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 8 న జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవన్నీ జయప్రదం చేయాలని.కొత్త జిన్నెలగూడెం లో పి ఓ డబ్ల్యు మండల అధ్యక్షురాలు పెనుబల్లి శ్యామల.అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మడకం విజయ.పాల్గొని ప్రసంగిస్తూ అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఆవిర్భవించి నేటికీ 114 సంవత్సరాలు అయింది అని పనిగంటల తగ్గింపు కోసం పని స్థలాల్లో కనీస వసతుల కోసం మెరుగైన వేతనాలు కావాలని,ఓటు హక్కు కోసం 1850 దశకం తర్వాత కాలంలో మహిళలు పోరుబాటపట్టారు అని ఆనాడు ఎంతోమంది మహిళలు వీర మరణం పొందారు అని నేడు భారతదేశంలో మహిళలపై అనేక రకాల దాడులు,పరువు హత్యలు,అత్యాచారాలు జరుగుతున్న దుస్థితి ఉన్నది.నిర్భయ లాంటి ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నా ప్రభుత్వాలు నామమాత్రపు చట్టాల పేరుతో చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉన్నదనీ,మార్చి 8 అంతర్జాతీయ పోరాట దినం స్ఫూర్తితో సమాజంలో కులరక్కసిని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ప్రజల్లో అసమానతులను అనైక్యతను సృష్టించడమే గాక మహిళలపై మరింత అణచివేతకు హింసకు పురుగల్పే మనువాద భావజాలాన్ని మహిళలపై జరుగుతున్న దాడులకు హత్యలకు వ్యతిరేకంగా మహిళలోకం నడుంబిగించాల్సిన సమయం వచ్చింది.ఆడదంటే అబల కాదు సబల అని సవాల్ చేస్తూ,మార్చి 8 స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు మడకం వెంకటమ్మ,పొట్టా నాగమ్మ, సోయం వెంకటమ్మ, మడకం గౌరి,సోయం పద్మ,వూకే సుమలత,పద్దం నాగమణి,మడకం ఝాన్సీ,కుంజా లక్ష్మీదేవి కీసరి బాయమ్మ మడకం రాములమ్మ,ఈసం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం... మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

మహిళలకు ఏదైనా సాధ్యమే

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):

ఈ యుగంలో ఉన్న
ప్రతి సృష్టి నీ నుంచే పుట్టింది.
ఆడజన్మ అనే పదం... పక్కనపెడితే,
ఇలలో నీ జన్మకు సాటి ఎవరు...?
అందుకే ....
నీ జన్మ ఓ అద్భుతం
నీ సహనం ఓ అమోఘం
నీ బాధ్యత వర్ణణాతీతం....
బాల్యంలో....
ఋఋఋ
చిరుప్రాయంలో అల్లారుముద్దుగా,
కాళ్ల గజ్జల నాదంతో,
తప్పటడుగులు-
గుమ్మంలో అటూ ఇటూ తిరుగుతూ ఉంటే,
ఆ ఇంటికే వన్నె తెచ్చే
నీ అందం - ఓ చందం...
మమకారంతో అందరినీ
కవ్వించి - నవ్వించే నీకు
ఈ లోకంలో సాటి ఎవరు....?
అందుకే ....
నీ జన్మ ఓ అద్భుతం
నీ సహనం ఓ అమోఘం
నీ బాధ్యత వర్ణణాతీతం....
యవ్వనంలో....
ఋఋఋఋ-
ఈడు వచ్చిన ప్రాయంలో-
ఒక ఇంటిదాన్ని చేస్తే,
వయసు రాకముందు పుట్టింటి బాధ్యతలను-వయస్సు వచ్చిన తరువాత మెట్టింటి బాధ్యతలను,
తనదైన శైలిలో నిర్వర్తించి-
అందరి మన్ననలు పొందే నీకు.....
ఈ లోకంలో సాటి ఎవరు....?
అందుకే ....
నీ జన్మ ఓ అద్భుతం
నీ సహనం ఓ అమోఘం
నీ బాధ్యత వర్ణణాతీతం....
మాతృమూర్తివై...
తప్పటడుగులు వేసేటప్పుడు,
అడుగుతప్పి బిడ్డ కిందపడితే,
అక్కున ఒళ్ళో చేర్చుకొని-
లాలించి,పాలిచ్చి,
బాధను మరిపిస్తావు.
బిడ్డలు తప్పుద్రోవ పట్టోద్దని,
వారికి ఆట పాటలు నేర్పి,
ఆది-అంత్య గురువయ్యావు.
విద్య బుద్ధులు నేర్పి,
బిడ్డల బంగారు బాటకు పునాదులు వేస్తావు.
పిల్లలు సాధించిన
చిన్న బహుమానాన్ని-
విశ్వంతో పోల్చి ఆనంద సంబురంలో
మునిగి తేలియాడుతున్న నీకు...
ఈ లోకంలో సాటి ఎవరు...?
అందుకే ....
నీ జన్మ ఓ అద్భుతం
నీ సహనం ఓ అమోఘం
నీ బాధ్యత వర్ణణాతీతం....
వృద్ధురాలివై.....
బిడ్డలు-అల్లుళ్ళు,
కొడుకులు-కోడళ్ళు,
మనవలు-మనవరాళ్లతో
నవ్వుతూ.....నవ్విస్తూ...
ఇంటి గుమ్మం ముందు కూర్చొని,
బిడ్డల బతుకు మార్గంకు
పూలబాట వేస్తూ,
సుగమనం చేరాలని,
చివరి శ్వాస వరకు
నీవు పడే ఆరాటానికి....
ఈ లోకంలో సాటి ఎవరు....?
అందుకే ....
నీ జన్మ ఓ అద్భుతం
నీ సహనం ఓ అమోఘం
నీ బాధ్యత వర్ణణాతీతం....
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

చిక్కిరి శ్రీకాంత్ జర్నలిస్ట్
సెల్ నెంబర్:-9177877108



## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

ప్రజా గొంతుక మార్చి 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు చిక్కుల శ్రీను,గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రేవతికి మెమొరండం అందజేశారు.గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పరిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలు అందిస్తున్నారని,గ్రామ పంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి 1 నుండి కార్మికులకు వేతనాలను చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఇవ్వలేదని ఇప్పటికే రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కార్మికులు నిరాశ గురవుతున్నారని అన్నారు.కార్మికుల వేతనాలకు బడ్జెట్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల బకాయిలు,వేతనాలు పెండింగ్ బిల్లులలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎస్ టి ఓలలో నిలిచిపోయిన కార్మికుల వేతనాలను కార్మికుల అకౌంట్స్ లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,వర్క రుక్మధరావు,జేఏసీ నాయకులు గద్దల మహేష్,బైటి అశోక్,మేకల రమేష్,కొక్కర గద్ద సతీష్,పోక్కిలి నరేష్,సాయిరత్న,వగ్గేల దారయ్య,చనగాని శంకర్,వెలకం రాఘవయ్య,దుబ్బ భాస్కర్,బత్తుల సంజీవరావు,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ల ను నిర్మిస్తున్నాం.అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర రావు ఎమ్మార్వో బషీరుద్దీన్ ,ఎంపీఓ హరీఫ్. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి యూత్ రాష్ట్ర నాయకుడు సంతోష్ రావు మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, అమ్ముల రాజమల్లు, పాటు పలువురు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుకు ఎలిగేడు/ జూలపల్లి

జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలోని గ్రామపంచాయతీ భవన నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా 5 లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారు లు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాఎలిమినేటీ మాధవరెడ్డి 25వ వర్థంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఎలిమినేటి మాధవరెడ్డి 25 వ వర్ధంతి సందర్భంగా చోటుప్పల్ బస్టాండ్ ఆవరణంలోని మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసీ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి అభిమానులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజయ్య గౌడ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి నల్ల అంజయ్య ఊదరి నరసింహ గోషిక రవి నల్ల గణేష్ రఘునందన్ రెడ్డి చిన్నం బాలరాజు నరహరి తదితరులు పాల్గొన్నారు.

## 13న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ గద్వాలకు రాక.....

గద్వాల్ జిల్లా ప్రతినిధి మార్చి 7( ప్రజా గొంతుక):






మినీ లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా కళా ప్రదర్శన కార్యక్రమం జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు,హత్యలపై అధికారుల నిర్లక్ష్యంపై వారితో ప్రత్యేక చర్చ గద్వాల జిల్లా : శుక్రవారం గద్వాల పట్టణంలోని స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు కొంకల భీమన్న మాదిగ హాజరై మాట్లాడుత.... ఈనెల 13వ తేదీన గద్వాల జిల్లాకేంద్రానికిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని,అదేవిధంగా జిల్లాలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మినీ మహా కళా ప్రదర్శన సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లాలో అలంపూర్,గద్వాల నియోజకవర్గాలలో దళితులపై జరుగుతున్న హత్యలు హత్యకాండలు,దాడులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నిర్లక్ష్యం పై అధికారులతో ప్రత్యేక చర్చలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు.కావున జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో య%శీ%జిల్లా కన్వీనర్, ఐజ రాజు మాదిగ, అశోక్ మాదిగ, కన్నా మాదిగ, చింతరేవుల ఆంజినేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశరామ్,గట్టు మండల అధ్యక్షులు బలగేరి ఏసన్న మాదిగ,అమరావయి తిమ్మన్నా, ఎం ఎస్ ఎఫ్ జిల్లా బాధ్యులు కోళ్ల మహేష్ మాదిగ,సవరన్నా, బి రాజు మాదిగ,రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో ఉచిత కంటి పరీక్షా శిబిరం.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 7:




మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలోని గ్రామపంచాయతీ వద్ద వాసన్ కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రామప్రజలకు ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేసినారు.ఈశిబిరంలో పాల్గొన్నవారికి ఉచితంగా మందులు పంపిణి చేసినారు. మరియు కంటి చూపు తగ్గిన 14 మందిని గుర్తించి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయుటకు సికింద్రాబాద్ హాస్పటిల్ కు తీసుక వెళ్లడం జరిగింది.ప్రముఖ సంఘసేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఉచిత కంటి ఆపరేషన్ కు వెళ్లే 14 మంది పేషంట్లకు వారికి ఖర్చుల నిమిత్తం 500 రూపాయలచొప్పున్న 7000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో వాసన్ డాక్టర్ల బృందం ప్రేరణ, చంద్రశేఖర్, సోము, అక్షయాలతోపాటు మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, పైనం యాదగిరి లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కు శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ల ను నిర్మిస్తున్నాం.అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర రావు ఎమ్మార్వో బషీరుద్దీన్ ,ఎంపీఓ హరీఫ్. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి యూత్ రాష్ట్ర నాయకుడు సంతోష్ రావు మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, అమ్ముల రాజమల్లు, పాటు పలువురు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ఫోటో గ్రాఫర్ గట్ల అమరేందర్ - రమాదేవి ల కనిష్ట పుత్రుడు సాయినాధ్ - శివాని ల వివాహం వరంగల్ జిల్లా గీసుగొండ లోని పి ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవితం కోనసాగించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల ఉపాధ్యక్షులు భేతి విశ్వబందు, దుగ్గొండి మండల నాయకులు దుద్దుల రాజేష్ నన్న నరేష్, రంపీస ప్రవీణ్, రంపీస క్రాంతి కుమార్, రంపీస సంభాజీరావు, రంపీస కమల్ హాసన్, పెరుమాళ్ల మనోహర్ లు పాల్గొన్నారు.



# సరాయే మీరాలం మస్జిద్ కార్యవర్గం పదవి కాలం నవంబర్ 16నే ముగిసింది

ముసలియనే మస్జిద్ మిర్యాలగూడ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: మిర్యాలగూడ:మార్చి: 07



అబద్దాలకోరు ఎండి. మహమూద్ ఆలీ అని మస్జిద్ సరాయే మీరాలం ముసల్లియాన్ (నమాజ్ కు వచ్చే వారు) షేక్ అబ్దుల్లా, ఎంఎ.నాహిద్, ఎంఎ.సమీఖాద్రీ , ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లాంలు ఆరోపించారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ గురువారం మహమూద్ నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పూర్తిగా అబద్ధాలు చెప్పారని వారన్నారు. సరాయే మీరాలం మస్జిద్ కమిటీ ఎండి. మహమూద్ ఆలీ అధ్యక్షతన కార్యవర్గాన్ని నవంబర్ 16, 2021లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు మూడేళ్ల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందనిమూడేళ్ళ పదవీ కాలం నవంబర్ 16, 2024లో ముగిసిందన్నారు. కమిటీ గడువు పొడిగించ లేదన్నారు. సుమారు 33 సంవత్సరాల క్రితం వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ముసల్లియాన్ మస్జిద్ తో ఎన్నిక ద్వారా ఎన్నికైనమహమూద్ ఆలి ప్రతి మూడు సంవత్సరాలకుఎన్నిక నిర్వహించకుండా వక్ఫ్ బోర్డు నుండి ప్రతీ సారి పదవీ కాలాన్ని పొడిగించుకుంటూ 33 సంవత్సరాల నుండి తన గుత్తాదిపత్యాన్ని, ఏక చాత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఆయన పదవీ కాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను చట్టబద్ధంగా విన్నవించుకున్నామని రాజకీయం లేనే లేదన్నారు. కమిటీ గడువు ముగిసిన తర్వాతనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ను (బిఎల్ఆర్)ను ముసల్లియాన్ (మస్జిద్) విన్నవించుకోగా.. ఎన్నికలు పెట్టాలని బోర్డుకు సిఫార్సు లేఖ ఇచ్చారన్నారు. కమిటీ ఎమ్మెల్యే రద్దు చేయించారని ఆరోపణ నిరాధారమన్నారు. ఈ విషయంలో అందరికి అపోహాలు మహమూద్ ఆలీ కల్పించారన్నారు. వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ లో మహమూద్ ఆలీ నర్సింగ్ కాలేజీ నిర్వహిస్తూ లక్షలు అద్దె చెల్లించని ఘనత ఆయనదన్నారు. వక్ఫ్ బోర్డుకు, ప్రజలకు లెక్కలు చూపని విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఆయనపై ఆరోపణలు చేసే వారు బాకీ ఉన్నారని ఆయన ఎంత బాకీ లెక్కలు తేల్చాలన్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించడం, చనిపోయిన వారిని కూడ వక్ఫ్ బోర్డును బురిడీ కొట్టించి మస్జిద్ కమిటీలో కార్యదర్శిగా నియమింప చేసిన ఘనత ఆయనదన్నారు. మస్జిద్ కమిటీ కేసును హై కోర్టు ఈ నెల 25కు వాయిదా వేయగా తనకే కోర్టు ఉత్తర్వులు అనుకూలంగా వచ్చాయని చెప్పుకునే ఘనత ఆయనదన్నారు. ఆరోపణలు చేసే వారు భక్షకులైతే ఆస్తులు, సొమ్ము కాపాడే వారు బోర్డుకు, ప్రజలకు లెక్కలు ఎందుకు చూపరాన్నారు. మస్జిద్ లో కనీస సౌకర్యాలు మెరుగు పరచ లేదు, బాగోగులు పట్టించుకోలేదన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 30 మస్జిద్ లున్నా సరాయే మీరాలం ఒక్కటే వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ఉంది కమిటీ కాలం ముగిసినందున 15 ఫిబ్రవరి 2025న వక్ఫ్ బోర్డు అధికారులు అధీనంలోకి తీసుకుని బాధ్యతలు చేపట్టారన్నారు. అదేవిధంగా మస్జిద్ బోరు మోటార్ చెడి పోతే వక్ఫ్ ఇన్స్పెక్టర్ చే కొత్త మోటార్ బిగించడం జరిగిందన్నారు. మరీ సేవ చేస్తున్న వారు ఎక్కడ దాక్కున్నారన్నారు. మసీదులోని వస్తు, సామాగ్రి జాబితా రాసుకుని, సిసి కెమెరాలు తొలగించి వక్ఫ్ బోర్డు అధికారులు తీసుకెళ్లారన్నారు. సీసీ కెమెరాల ధ్వంసం చేశారన్నది పచ్చి అబద్ధమన్నారు. ముగిసిన కమిటీని ఎందుకు కొనసాగించాలి, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామన్నారు. అంతే ఎవరు గెలిస్తే వారే అన్నారు. సమావేశంలో మోహీద్, ఎండి.ముజీబ్, ఎండీ.అరిఫ్, ఎండీ.ఆసిఫ్, హంజా ఖాద్రీలు ఉన్నారు




# వరంగల్ ఎంజీఎం లో పేలిన సిలిండర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

సిలిండర్ పేలి స్వీపర్ కు గాయాలైన ఘటన వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చోటుచేసుకుంది.శుక్రవారం ఎంజీఎం ఆర్తో వార్డులో ఓ పేషంట్ ఆక్సిజన్ సిలిండర్ అవసరం ఉండి స్లీపర్ వెళ్లగా సిలిండర్ ఉన్న ఉన్న చిప్ ఒక్కసారిగా ఊడిపోయింది.దీంతో దానిపై ఉన్న చువ్వ ఒక్కసారిగా స్వీపర్కి తగిలింది.స్వీపర్ జ్యోతికి గాయాలయ్యాయి.ఎంజీఎం క్యాజువాలిటీలో ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి : ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 07 (ప్రజాగొంతుక):



మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రపంచ ప్రఖ్యాతి మోటివేషనల్ స్పీకర్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్ వి ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన , ఉత్తమ ఉపాధ్యాయురాలు మేచినేని సుభాషిని కి చందానగర్ ,హుడా కాలనీలో ఆదర్శ మహిళ అవార్డును ప్రధానం చేశారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అందుకు ఆత్మస్థైర్యమే ఆయుధం కావాలని ఆయన అన్నారు. జీవితంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటూ విజయం సాధించిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ,సినీ గాయకుడు రవి వర్మ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం అంత సులువైన పని కాదని అందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, అంకితభావం అవసరమన్నారు. అన్నీ ఉన్నా జీవితంలో ఏమి సాధించలేని మహిళలు ఎందరో ఉన్నారని వారందరికీ. భిన్నంగా సుభాషిణి ఏడుపదుల ఏళ్లు నిండినా ఎందరికో ఉపాది కల్పించటం అభినందనీయమన్నారు..ఈ కార్యక్రమంలో భాగంగా.. ఉపాద్యాయురాలు, ప్రముఖ పారిశ్రామికవేత్త, మేచినేని సుభాషిణికి శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ మహిళ అవార్డు ను డాక్టర్ ఆలపాటి, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ రవి వర్మ చేతుల మీదుగా ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ కవులు వసీరా.. పత్తిపాక సురేందర్, శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా, కార్యవర్గ సభ్యురాలు సుమ చంద్ర, వనజ ప్రియ, కుటుంబ సభ్యులు వేణు, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కుల వృత్తేతర పనులపై జీవిస్తున్న వారిని ఆదుకోండి -రామ రాజేష్ నేత

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):



కులవృత్తి తో పాటు ఇతర పనులు చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద పద్మశాలి కుటుంబాల సంక్షేమం కొరకు కూడ ఆలోచన చేయాల్సి ఉన్నది తెలంగాణ సాధన ఉద్యమం లో పాల్గొని ఉపాధి కోల్పోయిన వారికి మరియు పాల్గొన్న వారికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో తెలంగాణ పేరుతో ఏర్పాటు చేసిన వివిధ తెలంగాణ అసోసియేషన్ ల పద్మశాలి కులం నకు చెందిన ఫౌండర్స్ కు గుర్తింపు ఇవ్వాల్సి ఉంది. గతం లో కుల వృత్తి చేసి పద్మశాలియులు ప్రస్తుతం ఇతర పనుల పై ఆధార పడిన వారికి కూడా 50 సంవత్సరాల వయసు దాటిన వారికి పింఛన్ పథకం అమలు, ఉపాధి కోసం ఆర్థిక సహాయం,తెలంగాణ సాధన ఉద్యమం లో పాల్గొన్న వారికి ప్రభుత్వంచే తగిన గుర్తింపు ఇప్పించుట , ఇల్లు లేని వారికి ఇండ్లను ఇప్పించుట , లేక 62 గజాలు స్థలం అయినా ప్రభుత్వం ఇప్పియాలని, మొదలగు సంక్షేమ పథకాలు పద్మ శాలి కులస్థులకు ప్రాధాన్యత తో ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి న్యాయం చేయాల్సిన భాద్యత కూడ కుల సంఘాలపైన ఉన్నది,50 సంవత్సరాలు వయసు దాటినా కూడా స్థిర నివాసం ఇల్లు లేని వారికి ప్రభుత్వం చొరవ చేసుకొని ఇందిరమ్మ ఇళ్లయిన ఇచ్చేలా చూడగలరని పద్మశాలి కోరుతున్నారు. ఉపాధి లేక ఇతర పనులు చేసుకుంటు జీవిస్తున్న కులవృత్తేతర పద్మశాలి కుటుంబాల పరిస్థితి గురించి ఆలోచన చేయాలనిప్రభుత్వము సహకారం తో పద్మశాలి నిరుపేద కుటుంబాలను ఆదుకునేటట్లు ప్రభుత్వం, కుల సంఘాలు కార్యాచరణ చేయాలని కుల వృత్తేతర పద్మశాలి కుటుంబాలు రామ రాజేష్ నేత , సారంగుల బాలసుబ్రమణ్యం నేత, మెతుకు ఉప్పలయ్య నేత తదితరులు కోరుచున్నారు.

# ప్రతిదివ్యాంగునికిసదరంసర్టిఫికెట్,కుబదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి(యుడిఐడి)కార్డును కేటాయించాలి...

జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



శుక్రవారం కలెక్టర్ వారి కార్యాలయంలోనిసమావేశమందిరంలోదివ్యాంగులకుయూనిక్,డిజెబిలిటీ ఐడెంటిటీ (యు డి ఐ.డి)కార్డుజారీవిధానంపైఏర్పాటుచేసినఅవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతోమాట్లాడుతూ, దివ్యాంగులకు ఉద్యోగ,ఉపాధి,విద్య, పెన్షన్లకోసందేశవ్యాప్తంగా ప్రయోజనం పొందే విధంగా(సదరంసర్టిఫికెట్ కు) బదులు యూనిక్ డిసేబులిటీ ఐడీకార్డును ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అందజేయాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్డుదేశవ్యాప్తంగాఉపయోగపడుతుందని కలెక్టర్ బియంసంతోష్,తెలిపారు. మార్చి 2025 నుండి (21)రకాలఅంగవైకల్యాలకు సంబంధించి (యు డి ఐ డి పోర్టల్) ద్వారా ఆన్లైన్,దరఖాస్తుచేసుకోవచ్చునికలెక్టర్,తెలిపారుఇంతకుముందు సదరం క్యాంపుల ద్వారా (7) రకాల అంగవైకల్యాలకు మాత్రమే సర్టిఫికెట్లుజారీ చేయబడేవని కలెక్టర్ అన్నారు.ఇకనుండిసదరంకుబదులు(యూడిఐడిపోర్టల్)లోలబ్దిదారులు స్వయంగా గానీ, లేదా మీ సేవ కేంద్రాల ద్వారా గానీ వారి పూర్తి వివరాలు నమోదు చేయాల్సిఉంటుందన్నారు.అర్హులైనలబ్ధిదారులకు యూడీఐడీ కార్డులు (స్పీడ్ పోస్ట్) ద్వారా నేరుగాదివ్యాంగులచిరునామాకుచేరుతాయనీ కలెక్టర్ అన్నారు. లేదా స్వయంగా ఆన్ లైన్ లో డౌన్,లోడ్,చేసుకోవచ్చు నీకలెక్టర్,తెలియజేశారుఇప్పటికేసదరంసర్టిఫికేట్ ఉన్న దివ్యాంగులు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్,ఇతరప్రయోజనాలనురాష్ట్రంలోయధావిధిగాపొందగలుగుతారనిఅయితే ఇతరరాష్ట్రాల్లో ఏదైనాసౌకర్యంపొందాలంటే యూడీఐడీ కార్డు తప్పనిసరనితెలిపారు. మార్చి 01, 2025 నుండి కొత్తగాదరఖాస్తుచేసుకునేవారుయూడీఐడీపోర్టల్,%షుషు.ంఝుజశ్రీఖఎఝఅఝతీస.స్త్రశీజ.ఱఅ% ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందనికలెక్టర్,స్పష్టంచేశారు.ఇకపైసదరం సర్టిఫికేట్,లుజారీచేయబోరనికలెక్టర్,తెలియజేశారు.తాత్కాలికఅంగవైకల్యము ఉన్న దివ్యాంగులు తమ సదరం సర్టిఫికెట్ రెన్యువల్,చేసుకునేటప్పుడుకచ్చితంగా(యూడీఐడీపోర్టల్,ద్వారాదరఖాస్తుచేసుకోవాల్సిఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు,యూడీఐడీదరఖాస్తులనమోదుపై అవగాహనకల్పించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకుసమర్థవంతంగాసేవలనుఅందించినట్లయితేఅర్హులైన ప్రతి దివ్యాంగుడు ప్రభుత్వ పథకాలను సులభంగా పొందేందుకు(యూ డి ఐ డికార్డు)ఉపయోగపడుతుందనికలెక్టర్,తెలిపారు.మండలాల్లోఎంపీడీవోలు,ఎంపీయంలుదివ్యాంగులకుసహకరించాలనికలెక్టర్,సూచించారు.ఈ,కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ నర్సింగరావు, డి.డబ్ల్యూ.ఓ.సునంద, మెడికల్సూపరింటెండెంట్ డా.ఇందిర,ఇంచార్జ్ డిపిఓనాగేంద్రం,ఎంపీడీవోలు,ఏపీఎంలు,మీసేవకేంద్రాలనిర్వాహకులు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.



# దిపక్ జాన్ ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్ ప్రతినిధి(నవీన్):

నగరంలోని 14 డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ గురువారం హైదరాబాద్ లో తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్ని,సౌరం ప్రభాకర్,సౌరం అభిలాష్,కోగిల సుధాకర్ యూత్ నాయకుడు తోట రాకేష్ పాల్గొన్నారు



# మండల పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంలో ఇందిరమ్మ ఇడ్లకు భూమి పూజ

పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ప్రజా గొంతుక మార్చి 7
అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి గ్రామ పంచాయతీని రాష్ట్ర ప్రభుత్వం మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి ఒకే విడతలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగింది. ఈ క్రమంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతులమీదుగా శంకుస్థాపన చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ. 40 రోజుల్లో గృహ నిర్మాణాలు పూర్తి కావాలని ఈ పంచాయతీ మండలంలో మిగిలిన అన్ని పంచాయతీలకు మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు,అమర్నాథ్,కారం సుధీర్,ఎంపీడీవో గద్దె రేవతి,తహసీల్దార్ పుల్లారావు,పలు శాఖల అధికారులు కాంగ్రెస్ మండల నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మగువా- మానవ నిర్మితం...

ప్రజా గొంతుక న్యూస్
గుర్రంపోడు...

ఓ మగువా ఎక్కడ నీజననం

తల్లి కడుపులోన
తొలకరి అడుగులోన
తీసేసిన గర్భంలోన
నడిచే నాట్యం లోన
నేర్చే పాఠాలలోనా

ఓ మగువా ఏమిటి నీ జీవితం

తల్లి పెంపకంలోనా
తండ్రి బాధ్యతలోన
తోబుట్టువుల తోవలోన
మూరు?ల మాయాజాలంలోనా

ఓ మగువా ఎక్కడికి నీ పయనం

మగని మనసులోక
అత్తారింటి అడుగులలోక
కన్న బిడ్డలకై
ఎదురుచూపులోక
కష్టసుఖాలలో కొట్టుమిట్టాడే
జీవితంలోక

ఓ మగువ ఎటువైపు నీ గమ్యం

బానిసైన వంట గదిలోక
చేరలేని గమ్యం లోక
తేలియాడై ఆశయాలలోక
మూగబోయిన మనసులోక

ఓ మగువ ఏది నీ స్థానం

చేజారే చిన్న చిన్న
సంతోషాలలో నా
అడిగి పొందిన దుఃఖంలోన
అదుకున్న నవ్వులోనా
సర్దుకున్న మనసులోనా
వదులుకున్న ఆశలలోన
మిగిలి ఉన్న ఊపిరిలోన
ఎదురుచూసే కాటిలోన

ఓ మగువ ఎవరిది ఈ ప్రస్థానం
నిటారు అయిన మనిషిదా నిలువెల్లా
గాయాలదా

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



# పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మహేష్

కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవి ఇవ్వాలని వినతి పత్రం
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి (నవీన్):



కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం 25 సంవత్సరాలు కష్టపడిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వగలరని పిసిసీ అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను వారి నివాసంలో శుక్రవారం 14 వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత గుర్తింపు ఉంటుందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా తాను చేసిన సేవ కార్యక్రమాలను అందించడం జరిగిందని అన్నారు కష్టపడ్డ కార్యకర్తగా గుర్తించి రాష్ట్రస్థాయి నామినేట్ పదవి ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం చిన్ని,సీనియర్ నాయకులు సౌరం ప్రభాకర్, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్,యూత్ నాయకులు తోట రాకేష్ పాల్గొన్నారు



# ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాస రావు,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం..

వాహనాల్లో పరిమితునీ మించి ప్రయాణికులను ఎక్కించవద్దని ఈ బయ్యారం ఎస్సై రాజకుమార్ సూచించారు శుక్రవారం పినపాక మండలం సీతారాంపురం గ్రామం వద్ద ఎస్సై రాజకుమార్ ఆదేశాలతో పోలీసు వాహనం తనిఖీలు చేపట్టారు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న డీసీఎంలను ఆపి పరిమితి మించి కూలీలను ఎక్కించవద్దని చూపించారు పరిమితి నుంచి ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు వాహనల

# ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు/ జూలపల్లి

జూలపల్లి మండలం కొనరావుపేట గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసిన భూమి పూజ నిర్వహించారు పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గానికి 14 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లను, అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంజూరి కోసం కానీ, బిల్లుల కోసం కానీ దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికి కూడా నయాపైసా ఇవ్వవద్దని గౌరవ ఎమ్మెల్యే గారు సూచించారు. లబ్ధిదారుల పట్ల పూర్తి పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి7) సూర్యాపేట:

భారతదేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత కీలకపాత్ర పోషించాలని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి వెంకటేశులు, నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ బి. ప్రవీణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు .శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి డిగ్రీ కళాశాలలో 2025 యూత్ పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా యువతకు పార్లమెంటులో మాట్లాడే అవకాశం భారత ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఆమోదించిన భాషలో విద్యార్థులు వాట్ డజ్ వికసిత్ భారత్ మీన్స్ టు యు అనే అంశంపై వీడియోను అప్లోడ్ చేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 150 మందిని ఎంపిక చేసిన అనంతరం పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయికి 10 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉగాది పద్య మరియు వచన కవితల పోటీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ మరియుశ్రీ విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో “నేల తల్లిని కాపాడుదాం- సహజ వనరులను సంరక్షించుదాం” అను అంశంపై పద్య మరియు వచన కవితల పోటీని నిర్వహించి విజేతలకు రాచకొండ పురస్కారం తో పాటు నగదు పారితోషికం అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య సంస్థ అధ్యక్షులు మోటే సత్తయ్య సంస్థ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు సంయుక్త ప్రకటనలో తెలుపుచున్నాముతమ కవితలను 25 మార్చి 2025 వరకు అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఇంటి నెంబర్ 1-19/4 శ్రీ మార్కండేయ నగర్చౌటుప్పల జిల్లా యాదాద్రి భువనగిరి చిరునామాకు పంపించగలరు. వివరాలకు 9 8 4 8 1 7 5 5 0 3 ను సంప్రదించగలరు. విజేతలకు శ్రీ విశ్వావసు ఉగాది కవి సమ్మేళనములో పురస్కారం అందజేయబడునని అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు తెలియజేసారు.

# సూర్యాపేట జిల్లా ఎస్పీగా కె, నరసింహ

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి7) సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా ఎస్పీగా కె, నరసింహను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నల్గొండ జిల్లా మునుగోడు ప్రాంతానికి చెందిన ఎస్పీ గతంలో తెలంగాణ గవర్నర్ గా విధులు నిర్వహించిన మాజీ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ దగ్గర ఓఎస్డీ గా విధులు నిర్వహించారు. కాగా సూర్యాపేట ఎస్పీ గా విధులు నిర్వహించిన సన్ ప్రీత్ సింగ్ పదోన్నతి పై వరంగల్ సిపిగా బదిలీపై వెళ్లారు.



# జగిత్యాలలో ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

బాధితురాలికి సత్వర న్యాయం చేయాలి ఆశా వర్కర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):




జగిత్యాల జిల్లాలో దళిత ఆశా కార్యకర్త మీద పిబ్రవరి 27వ తేదీన శివరాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెలుతున్న సందర్భంలో జరిగిన అత్యాచారం,దాడిని సిఐటియు వరంగల్ జిల్లా కమిటిగా తీవ్రంగా ఖండిస్తూ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి మరియు సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిలు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కాసు మాధవి మాట్లాడుతూ నిందితున్ని వెంటనే ఎస్సీ ఎస్సీ/ఎస్టి చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని,బాధిత ఆశా వర్కర్ కు చట్ట ప్రకారం కాంపన్సేషన్ ఇవ్వాలని మరియు ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో జరిగిన ఈ సంఘటన అత్యంత బాధాకరమని సిగ్గుచేటనిఅన్నారు. ఈ నేరానికి పాల్పడిన నిందుతిన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ అత్యాచార సంఘటనలు దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతుందన్నారు.బేటీ బచావో బేటీ పఢావో లాంటి పథకాల ద్వారా మహిళలను ప్రసన్నం చేసుకోజూస్తున్న ప్రభుత్వం దేశంలో మహిళలకు,చిన్నారులకు రక్షణ,భద్రత కల్పించడంలో సంపూర్ణంగా విఫలమైందన్నారు.ఓవైపు మహిళలు పగటిపూట పని చేస్తుంటేనే రక్షణ కరువైన పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మరో వైపు పాత కార్మిక చట్టాలను మార్చి నాలగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ మహిళలు రాత్రుల్లు కూడా పని చేయాలనడం మహిళల రక్షణను గాలికొదలడమే అవుతుందన్నారు.కాబట్టి కొత్త లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,పాత కార్మి చట్టాలనే బే షరతుగా కొనసాగించాలన్నారు. షీ టీంలు,సఖి సెంటర్ల వలన ఎంతమందికి సర్వీసు అందుతుందని,వాటి సంఖ్యను పెంచాలన్నారు.మహిళల రక్షణ కోసం పోలీసు బలగాలలో మహిళా సిబ్బంది కేవలం 10% మాత్రమే ఉందని,మహిళా సిబ్బందిని 33 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.నిర్భయకు నిధులు సరిపడా లేవనీ,దిశ చట్టం యాపు వరకే పరిమితమైందని విమర్శించారు.కాబట్టి మహిళల రాత్రి షిఫ్ట్ లను రద్దు చేయాలని, రోజుకు ఎనమిది గంటల పనిదినాన్ని అమలు చేయాలన్నారు.ముఖ్యంగా అశాలు గర్భిణీ స్త్రీల ప్రసవం కోసం అర్ధరాత్రుల్లో సైతం పేషంటుతో దవాఖానాకు వెల్లేలా నిబంధనలు పెట్టారని ఈ నిబంధన సవరించి ఆశాల చేత రాత్రిపూట పని చేపించే మరియు అదనపు పనులు చేపించే విధానాన్ని ప్రభుత్వం రద్దుచేయాలన్నారు.ఆశాలందరికీ రక్షణ కల్పించాలన్నారు. జగిత్యాలలో దళిత ఆశా మీద జరిగిన అఘాయిత్యానకి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియుగా నిరసన తెలియజేస్తున్నామని,వెంటనే ప్రభుత్వం బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని,మెరుగైన వైద్యం అందించి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని,బాధితురాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,నిరుపేదరాలైన ఆమెకి ఇల్లు కట్టించిఇవ్వాలని,సమాజంలో గౌరవంగా జీవించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆశా నాయకురాండ్లు ముదిగొండ మాధవి,దయనం ప్రమీల,బి.పూలమ్మ, జె.శోభ,డి.గీత,బి.సంధ్య, స్వర్ణలత,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో విద్యార్థినికి తీవ్ర గాయాలు..

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.....

## స్కూల్ వద్ద విద్యార్థి తల్లిదండ్రులు,బంధువులు ఆందోళన



శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 07 (ప్రజాగొంతుక): కరెంట్ షాక్ తో విద్యార్థిని తీవ్రంగా గాయపడిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చందానగర్ లోని రెయిన్ బో స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న గౌరీ, స్నేహితురాలితో కలిసి షటిల్ ఆడుతుండగా కాక్ విద్యుత్ తీగ పై పడింది.దీంతో ఇనుపరాడ్ సహాయంతో కాక్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. షాక్ కు గురైన గౌరీని స్థానికులు గమనించి దవఖానకు తరలించారు. కాగా గౌరీ తల్లిదండ్రులు తమ పాప స్కూల్ లో ఉందని, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాపను స్కూల్ నుంచి బయటకు ఎలా పంపిస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం విద్యుత్ షాకు గురైన గౌరీ గురించి స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదని, పోలీసులు పిలిచినా రావడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, చేతులతో పాటు కడుపుకు తీవ్ర గాయాలయ్యాయని వారం రోజులుగా ఐసీయూలో చికిత్స పొందుతుందన్నారు. రెయిన్ బో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా తమ పాపకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులగా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అందుబాటులోకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నారంటూ వాపోయారు.దీంతో వారు స్కూల్ ఎదురుగా విద్యార్థి తల్లిదండ్రులు.బంధువుల ఆందోళన చేపట్టారు.విషయం తెలుసుకున్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ స్థానిక నాయకులతో కలిసి ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులను,బంధువులను పరామర్శించారు.జరిగిన సంఘటన చాలా బాధాకరమని, దురదృష్టకరమని అన్నారు.అనంతరం బాలిక ఆరోగ్యం విషయం అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే గాంధీ. మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తానని, తప్పకుండా న్యాయం చేస్తామని, పాఠశాల యాజమాన్యం తో మాట్లాడి సరైన న్యాయం చేస్తామని, అధైర్య పడవద్దని, తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ,న్యాయం జరిగేలా చూస్తామని, నిర్లక్ష్యపు రితంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు.ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,స్థానికులు తదితర నాయకులు ఉన్నారు.

